సూర్య
17 వ వసంతంలోకి
ఎన్టీఆర్ - కృష్ణా
మంగళవారం 30 ఏప్రిల్ 2024 పేజీలు 8

# 4వ డివిజన్‌లో చేసిన అభివృద్ధి చూడండి

విజయవాడ తూర్పు,మేజర్‌న్యూస్:అభివృద్ధి లేదు అనే తెలుగుదేశం పార్టీ నేతలు 4వ డివిజన్ లో పర్యటిస్తే చేసిన అభివృద్ధి కనిపిస్తుందని తూర్పు నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దేవినేని




అవినాష్ అన్నారు. 4వ డివిజన్,హరిజనవాడ, వెటర్నరీ కాలనీ,సెంట్రల్ ఎక్సైజ్ కాలనీ,వరలక్ష్మి నగర్ ప్రాంతాలలో వైఎస్ఆర్సిపి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా అవినాష్ మాట్లాడుతూ నియోజకవర్గంలో పార్కులను డ్రైనేజీ, రోడ్లు పూర్తి చేసిన ఘనత జగన్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. 14కోట్లతో అభివృద్ధి 50 కోట్లతో సంక్షేమం ఒక్క 4వ డివిజన్లోనే జరిగిందన్నారు. అభివృద్ధి పై మాట్లాడే నైతిక హక్కు టిడిపి నేతలకు లేదని అన్నారు. సోషల్ మీడియా వేదిక ద్వారా విష ప్రచారం చేయడమే టిడిపి లక్ష్యం అని ఆరోపించారు. ఈకార్యక్ర తరువాయి 2లో..

### ఈ ఐదేళ్లలో జరిగన చారిత్రాత్మక అభివృద్ధి సంక్షేమ పథకాలను

# బేరీజు వేసుకుని ఓటు వేయాలి

### ఎమ్మెల్యే అభ్యర్థి పేర్ని కృష్ణమూర్తి (కిట్టు)

మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : రానున్నవి ప్రజల తలరాతలు మార్చే ఎన్నికలని, గత తెలుగుదేశం ప్రభుత్వ దోపిడీ పాలనకు, జగనన్న ఆదర్శ ముఖ్యమంత్రిగా ఈ ఐదేళ్లలో జరిగన చారిత్రాత్మక అభివృద్ధి, సంక్షేమ పథకాలను బేరీజు వేసుకుని ఓటు వేయాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మచిలీపట్నం ఎమ్మెల్యే



అభ్యర్థి పేర్ని కృష్ణమూర్తి (కిట్టు) మచిలీపట్నం నియోజకవర్గం పిలుపునిచ్చారు. సోమవారం ఆయన మచిలీపట్నం మండల పరిధిలోని రం అరిశెపల్లి గ్రామంలో విస్తృతంగా పర్యటించారు. మండు వేసవికాలంలో గ్రామంలో వీధి వీధినా తిరుగుతూ జగనన్న ప్రభుత్వం అందించిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను గూర్చి అందరికి వివరించారు. అరిశెపల్లి గ్రామస్తులు తమ అభిమాన యువ నాయకుడు పేర్ని కృష్ణమూర్తి (కిట్టు) ను ఆప్యాయంగా ఆహ్వానిస్తూ అపూర్వ తరువాయి 2లో..

### అవినాష్ గెలుపు కోసం మోకాళ్లపై

# కొండా పైకి ఎక్కిన అభిమానులు

విజయవాడ కృష్ణలంక,మేజర్ న్యూస్:విజయవాడ తూర్పు నియోజక వర్గం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దేవినేని అవినాష్ గెలుపు కోసం గెలుపే లక్ష్యం కావాలని అసెంబ్లీ ఎన్నికల్లో తూర్పు నియోజకవర్గం నుండి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పోటీ చేస్తున్న దేవినేని అవినాశ్ అఖండ మెజార్టీతో గెలవాలని 25 డివిజన్ వైసీపీ కార్యకర్త కామేశ్వర రావు,(కాము) ఆధ్వర్యం



లో యనమలకుదురు శ్రీ రామలింగేశ్వర స్వామి గుడికి మెట్ల మార్గంలో మోకాళ్ళతో యాత్ర చేసుకుంటూ స్వామివారి దర్శించి అవినాష్ పేరు మీద అర్చన అభిషేకం కార్యక్రమం చేయించడం జరిగింది. ఈ కార్యక్రమం లో చిత్రపు భరత్(బన్ను), చిత్రపు సంతోష్ ,కామేశ్వరరావు, (కాము) కేతేనేని ధనుష్ ,మెరుగు కిరణ్,ఉమానాగేష్,బొడుబోయిన శ్రీకాంత మరియు టీం దేవినేని అవినాష్ సభ్యులు పాల్గొన్నారు.

### టీడీపీ హయాంలో జరిగిన అభివృద్ధి తప్ప..

# వైసీపీ చేసిందేమీలేదు

### బోండా ఉమామహేశ్వరరావు

విజయవాడ సెంట్రల్, మేజర్ న్యూస్: సెంట్రల్ నియోజకవర్గ పరిధిలోని 61వ డివిజన్ వాంబే కాలని "%ఎ%"బ్లాక్ 3 వద్ద నుండి సెంట్రల్ నియోజకవర్గ ప్రజలకు లి లి"భవిష్యత్తుకు గ్యారెంటీ"లి లి అంటూ పాదయాత్రగా ప్రతి ఇంటికి తిరుగుతూ కరపత్రాల ద్వారా వివరించే కార్యక్రమం నిర్వహించబడినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగాబీ–టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు,సెంట్రల్ నియోజకవర్గ బిజెపి జనసేన బలపరిచిన తెలుగుదేశం అభ్యర్థి బొండా ఉమామహేశ్వరరావు ,జనసేన సెంట్రల్ నియోజకవర్గ సమన్వయకర్త బొలిశెట్టి వంశీకృష్ణ ,భారతీయ జనతా పార్టీ సెంట్రల్ నియోజకవర్గ కన్వీనర్ నామిశెట్టి వెంకట్ హాజరయ్యారు.. ఈ సంద ర్భంగా బోండా ఉమ మాట్లాడుతూ గత తెలుగుదేశం పార్టీ ఈ సెంట్రల్ నియోజకవర్గంలో తాను అధికారంలో ఉండగా జరిగిన అభివృద్దే తప్ప ఈ వైసిపి పాలన లో ఒక్కశాతం కూడా పనులు ముందుకు సాగ లేదు అని, చంద్రబాబు అనుభవమున్న



వ్యక్తి,పవన్ కళ్యాణ్ నిబద్ధత కలిగిన వ్యక్తి వీరిరువురి కలయిక రానున్న రోజులలో ప్రజలకు మేలు చేయబోతుంది ,జనసేన తెలుగుదేశం కలయికతో వైసీపీ పార్టీ నేతలకు గుండెల్లో దడ మొదలయ్యింది అని.. ఈరోజు మహిళల సమస్యలు తెలుసుకోవడానికి తెలుగుదేశం పార్టీ నాయకులుగా మేము ఇంటి–ఇంటికి వెళ్తుంటే మహిళలు తమ బాధలు చెప్పుకుంటున్నారు అని,అనేక సమస్యలు...నిత్యావసర ధరలు పప్పు, ఉప్పు, సరుకులు అన్ని ఆకాశాన్ని అంటుతున్నాయి అని, తెలుగుదేశం ప్రభుత్వంలో ?500 రూపాయలు వచ్చే కరెంటు చార్జీలు ఈరోజున ?2000 వరకు వస్తుందని కూలి పనులు చేసుకునే వారు ఎలా కడతారని ప్రశ్నించారు. దీనికి తోడు ఎప్పుడు కూడా గత ప్రభుత్వాలు ఏవి తరువాయి 2లో..

# వైసీపీలోకి భారీగా చేరికలు

### –సామినేని కృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో చేరికలు
### –జగనన్న పాలన దేశానికే ఆదర్శం: ప్రసాద్ బాబు

జగ్గయ్యపేట, ఏప్రిల్ 29, మేజర్ న్యూస్: పట్టణంలోని 7వ వార్డుకు చెందిన పలువురు తెలుగుదేశం పార్టీని వీడి యువ నాయకులు ప్రసాద్ బాబు ఆధ్వర్యంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కళ్యాణం లక్ష్మి, కళ్యాణం రమ్య, కళ్యాణం అనిల్ కుమార్ తో పాటు 18 కుటుంబాలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. అలాగే జగ్గయ్యపేట మండలం, చిల్లకల్లు గ్రామానికి చెందిన



తెలుగుదేశం, జనసేన పార్టీలకు చెందిన పలువురు యువ నాయకులు ప్రసాద్ బాబు సమక్షంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. గోపి, భార్గవి, బుజ్జి, నరసింహతో పాటు పాము రోశయ్య ఉన్నారు. ఈ సందర్భంగా ప్రసాద్ బాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పాలన దేశానికే ఆదర్శమని, ఆయన ప్రవేశపెట్టిన ఎన్నో పథకాలు పక్క తరువాయి 2లో..

### సౌమ్య ఆధ్వర్యంలో

# టిడిపిలో చేరికలు..

నందిగామ, ఏప్రిల్ 29, మేజర్ న్యూస్:టీడీపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీమతి తంగిరాల సౌమ్య సమక్షంలో టీడీపీలో చేరేవారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. నియోజకవర్గంలో తనదైన శైలిలో పార్టీని బలోపేతం చేస్తూ ముందుకు సాగుతున్నారు. ఆ క్రమంలో శ్రేణులను సమన్వయ పరచుకుంటూ వస్తున్నారు. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమిగా ఏర్పడిన తరువాత మూడు



పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తల మధ్య సమన్వయం పెంపొందించ డంలో సౌమ్య చేసిన సూచనలు పూర్తి స్థాయిలో సత్ఫలితాలను ఇస్తున్నాయి. తాజాగా వీరులపాడు మండలం వి అన్నవరంలో సుమారు 20 కుటుంబ సభ్యులు వైసీపీకి రాజీనామా చేసి టీడీపీలో చేరారు. సోమవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రామానికి వచ్చిన కూటమి అభ్యర్థి శ్రీమతి తంగిరాల సౌమ్యకు వైసీపీకి చెందిన మందా పుల్లయ్య, తరువాయి 2లో..

### తూర్పు అభివృద్ధి పై

# చర్చకు 'గద్దె' సిద్ధమా?

### –"ఎమ్మెల్యే గద్దె" దించేందుకు తూర్పు ప్రజలు సిద్ధం
### –మీడియా సమావేశంలో ఫ్లోర్ లీడర్ వెంకట సత్యనారాయణ
### –డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గ వెల్లడి

విజయవాడ కృష్ణలంక,మేజర్ న్యూస్:విజయవాడ తూర్పు నియోజకవర్గ వ్యాప్తంగా వైసిపి హయంలో జరిగిన రూ.650 కోట్ల అభివృద్ధి పనులు చూపించటానికి,చర్చించటానికి వైసిపి నుండి మేము సిద్ధం.. టిడిపి పార్టీ



నుండి మీ సిద్ధమా.... టిడిపి హయంలో రు.2350 కోట్లు అభివృద్ధి పనులు చేశాం అని ప్రచారం చేస్తున్నారు కదా మీరు.. టీడిపి నేతలుకి దమ్ము ధైర్యం ఉంటే బహిరంగ చర్చకు చర్చకు రావాలి వైసీపీ ఫ్లోర్ లీడర్ వెంకట సత్యనారాయణ, డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గ తరువాయి 2లో..

సూర్య
www.suryaa.com
మంగళవారం 30 ఏప్రిల్ 2024

## (మొదటిపేజీ తరువాయి)
# వైసీపీ చేసిందేమీలేదు

కనీవినీ ఎరుగని రీతిలో కరెంటు చార్జీలు, ఇంటి పన్ను ,నీటి పన్ను, అలాగే ఎప్పుడు కలలో కూడా ఊహించలేనటువంటి చెత్త మీద పన్నేసినటువంటి ఈ ప్రభుత్వం ప్రజలపై మరింత భారాన్ని మోపి పసి పిల్లలు తాగే పాల మీద లీటరుకు ?10 రూపాయలు పైనే పెంచారని,తెలుగుదేశం పార్టీ కి మాత్రమే సంపద పెంచడం అభివృద్ధి చేయడం తెలుసు సంక్షేమం-అభివృద్ధి సమపాళ్లలో అమలు చేసి పేదల్ని ధనికులుగా చేయగల సత్తా ఒక్క నారా చంద్రబాబు గారికి మాత్రమే ఉందని ప్రజాభిప్రాయం కూడా అదే అని..నవరత్నాలపై జగన్ రెడ్డి చెప్పిన గొప్పలన్నీ ఆచరణలో నీటి మూటలుగా మిగిలిపోయాయి అని, జాబ్ క్యాలండర్ అని చెప్పి యువతను మోసం చేశారు



అని, వారంలో సీపీఎస్ రద్దని జిపిఎస్ తీసుకువచ్చారు. చివరకు అదీ లేక నిరుద్యోగులను మోసం చేసినది జగన్మోహన్ రెడ్డి ..ఈరోజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జీతాలు, పెన్షన్ లు కూడా వచ్చే పరిస్థితి లేదు అని. ఒక్క చాన్స్ పేరుతో అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి నిజస్వరూపం ఈ 4 సంవత్సరాల 9 నెలల కాలం లొనే బట్టబయలైంది అని...ఈరోజు ఈ వైసీపీ వచ్చిన తర్వాత దెబ్బతిన్నటువంటి పేద బడుగు బలహీనవర్గాల కు నారా



చంద్రబాబునాయుడుఅయితేనే న్యాయం చేస్తారని నారా చంద్రబాబునాయుడు తెలుగుదేశం పార్టీ మాత్రమే ప్రజలకు ఎప్పుడు తోడుగా నిలబడ్డాయని కాబట్టి గెలుపు మనదే అని..ఇంకా ప్రజలు అమాయకులనే భ్రమలో ధీమాతో తాను ఏమి చెప్పినా నమ్ముతారనుకుంటున్నారు అని,సెంట్రల్ నియోజకవర్గంలో భవన నిర్మాణ కార్మికులు దాదాపు 50 వేల మంది నివసిస్తున్నారు, గత ప్రభుత్వ హయాంలో ఉచితంగా ఇచ్చిన ఇసుకని ఈరోజు 20,000? %ూ 30,000?% చేసి లోడు కొనుగోలు చేయలేక కాంట్రాక్టర్లు పనులు ఆపేయడంతో పనులు లేక నిర్మాణరంగం కుదేలు అయిపోయి భవన నిర్మాణ కార్మికులు పస్తులు ఉంటున్నారు అని తెలియజేసారు.టిడిపి జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రివర్యులు అదేవిధంగా జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సంయుక్తంగా ప్రకటించిన ఎన్నికల మేనిఫెస్టో కు సంబంధించినటువంటి హామీ జనసేన తెలుగుదేశం పాంప్లెట్లను మరియు బాండ్లను అర్హత కలిగిన ప్రజానీకానికి అందజేయడం జరిగినది.దీనిలో మహిళలందరికీ %=ుజ% బస్సులో ఉచిత ప్రయాణం, తల్లికి వందనం పేరుతో మీ ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుతుంటే వారందరికీ ఒక్కొక్కరికి ఏడాదికి 15వేల రూపాయలు చొప్పున ఇవ్వడం, ఆడబిడ్డ నిధి నుంచి 18 ఏళ్ల నిండిన ప్రతి స్త్రీకి నెలకు 1500 రూపాయలు ఇవ్వడం, దీపం పేరుతో ప్రతి ఇంటికి ఏడాదికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, ప్రతి రైతుకు సంవత్సరానికి 20వేల రూపాయలు ఆర్థిక సహాయం,20 లక్షల మంది యువతకు ఉపాధి నిరుద్యోగులకు యువకులం నిధి నుంచి నెలకు 3,000 నిరుద్యోగ భృతి, ఇంటింటికి మంచినీరు పథకం, బీసీలకు రక్షణ చట్టం తెచ్చి వారికి అన్ని విధాల అండ, అలాగే పేదలను సంపన్నులను చేసే %ూ%4 ఐదేళ్లలో కనీసం రెట్టింపు ఆదాయం గురించి పూర్ %uశీ% రిచ్ అనే పథకాలు వంటివి వారికి వివరించడం జరిగినది అని తెలిపారు.ఈ జగన్మోహన్ రెడ్డిని ఇంటికి పంపించాల్సిన అవసరం ఎంతైనా ఉంది, ముఖ్యమంత్రి పదవి పోయిన రోజున వెళ్లి జైల్లో కూర్చుంటాడు,మనం అడిగే వాటికి సమాధానం చెప్పుకోలేక కింద స్థాయి కార్యకర్తల దగ్గర నుంచి పైస్థాయి నారా చంద్రబాబు నాయుడు గారి వరకు అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపి ఇబ్బందులు గురి చేస్తున్నాడు అని..ఎన్నికలకు ఇంకా మూడు నెలల సమయం మాత్రమే మిగిలి ఉంది. ఈ కార్యచరణను కింద స్థాయి వరకు ప్రతి ఇంటికి తీసుకుని వెళ్లి ఈ జగన్మోహన్ రెడ్డి పాలనకు చరమగీతం పాడాలి అని ప్రతి కార్యకర్త పిలుపునివ్వాలి అని...ఈ రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వాన్ని పాల ద్రోళడమే నిజమైనటువంటి చంద్రబాబు నాయుడు గారికి నిజమైన కార్యకర్తలుగా సెంట్రల్ నియోజకవర్గం నుంచి బోండా ఉమామహేశ్వరావు గారికి మెజారిటీ తీసుకొని రావడమే మా ధ్యేయమని అని ప్రజలు ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో:-డివిజన్ అధ్యక్షులు దాసరి దుర్గారావు, అమ్మరావు, దాసరి ఉదయశ్రీ,దాసరి కనకరావు, %ఎష్ట్ర% దుర్గాప్రసాద్,ఫణికుమార్,రాము,%జ౧% శ్రీనివాస్ రావు, వలివేటి శ్రీను,శివకుమారి,తదితరులు పాల్గొన్నారు.

# 4వ డివిజన్‌లో చేసిన అభివృద్ధి చూడండి

మంలో వైసీపీ ఇంచార్జ్ గల్లా రవి , వైసిపి నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

# టిడిపిలో చేరికలు..

నాగులవంచ ఏడు కొండలు, వార్డు మెంబర్ మందారం, పొలివే కోటేశ్వరరావు, మందా రమేషు, అద్దంకి శీను మారబత్తుల కోటయ్య, మేదర



సురేష్, అద్దంకి గోపి, మేధర నరేష్, గుంజి శ్రీను, మారపోగు మల్లయ్య, మందా యాకోబు, దావీదు, నాగరాజు తదితరులు వారి కుటుంబాలతో స్వాగతం పలికి టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. వీరికి పసుపు కండువాలు కప్పిపార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వివిధ హొదాలో ఉన్న కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బేరీజు వేసుకుని ఓటు వేయాలి

స్వాగతం పలికారు.ఈ సందర్భంగా పేర్ని కృష్ణమూర్తి (కిట్టు) స్థానిక ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ, పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు జగనన్న ప్రభుత్వం అందించారని, ఎక్కడా లంచాలు లేవని, వివక్ష లేదని అన్నారు.



రాష్ట్రంలో గతంలో ఎన్నడు జరగని విధంగా సంక్షేమం,అభివృద్ధిని 58 నెలల కాలంలో ముఖ్యమంత్రి జగనన్న చేసి చూపించారన్నారు. గ్రామాల్లో ప్రభుత్వ స్కూళ్ళ రూపురేఖలు ఎంతో మారేయన్నారు. నాడు నేడు పనుల కింద ఆస్పత్రులను ఆధునికరిస్తూ అక్కడ సైతం అభివృద్ధి జరిగిందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం సిబిఎస్ఇ, ఐబి వంటి అంతర్జాతీయ స్థాయి బోధన, డిజిటల్ బోధన వంటివి ఏ మేరకు జరిగిందో ప్రత్యక్షంగా తెలుసుకోవాలంటే ఒక్కసారి పాఠశాలల్లో కూర్చొని శ్రద్ధగా గమనిస్తే గుర్తుకొచ్చేది వైఎస్ జగన్ ప్రభుత్వమే అన్నారు. పేద విద్యార్థులను తల్లి ఒడి నుండి చదువుల తల్లి ఒడికి చేర్చడానికి 'అమ్మ ఒడి' పథకాన్ని ప్రవేశపెట్టి ఒక అన్నగా, తమ్ముడిగా వారికి అండగా నిలిచాడు మన జగనన్న అని యువనేత పేర్ని కిట్టు ముఖ్యమంత్రిని కొనియాడారు. ఈ ప్రచార కార్యక్రమంలో పలు గ్రామాల సర్పంచ్ లు, పలు డివిజన్ల కార్పొరేటర్లు, వార్డు ఇంచార్జిలు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# చర్చకు 'గద్దె' సిద్ధమా?

టిడిపి నాయకుల కు సవాల్ విసిరారు.సోమవారం సాయత్రం గుణదల పార్టీ కార్యాలయం లో ఎర్పాటు చేసిన మీడియా సమావేశంలో వెంకట సత్యనారాయణ మాట్లాడుతూ గద్దె ఓటమి కన్ఫర్మ్ చేసుకునే పిల్ల నేతలుతో పిల్ల విమర్శలు చెపిస్తున్నారనీ దిగ జారిన రాజకీయాలు చేయాలంటే గద్దె రామ్మోహన్ నీ మించిన వారు ఎవరు లేరు అన్నారు.పాకలు తగలబెట్టలన్న,,కొంపలు కూల్చాలన్న గద్దెకి మత్రమే సాధ్యంఅవుతుంది.అభివృద్ధి పై మార్ఫింగ్ వీడియోలు చేశాం అని ఆరోపణలు చేస్తున్నా టీడీపి నేతలుకి సిగ్గు శరం ఉండాలిసిగ్గు మాలిన మాటలు మాట్లాడటం తగదు అని ఆయన అన్నారు.పట్టాభి మతి భ్రమించి పిచ్చి పిచ్చిగా మాట్లాడుతున్నారు.పట్టాభి త్వరలో పిచ్చి హాస్పటల్ చేర్పించాలని,నరం లేని నాలుకతో పట్టాభి మాట్లాడుతున్నాడు

అభివృద్ధి,సంక్షేమంపైదమ్మ్ముంటే చర్చకు రావాలి చీము, నెత్తురు ఉంటే చర్చకు రావాలని పదే పదె కోరుతున్న గద్దె భయంతో వణికిపోతున్నారు.కరోనా సమయంలో ప్రజలకు దగ్గరగా ఉన్నాం కాబట్టి టీడీపి కి మునిసిపల్ ఎన్నికల లలో చెప్పుతో కొట్టినట్లు సమాధానం విజయవాడ తూర్పు ప్రజలు తీర్పుఇచ్చారు.కార్పోరేషన్ ఎన్నికల్లో టీడీపీ కి గట్టిగా బుద్ధి చెప్పారు అది గుర్తించుకోవాలి.. రూ.2350 కోట్లతో అభివృద్ధి చేస్తే కృష్ణలంక లో ఒక్క డివిజన్ కూడా యెందుకు గెలవలేకపోయావ్ గద్దె రామ్మోహన్ సమాధానం చెప్పులి అన్నారు.ప్రాణాలకు తెగించి కరోనా సమయంలో అవినాష్ సేవ చేశారు.ఓటమి భయంతో గద్దె రామ్మోహన్ పిచ్చి కుక్కలను మీడియా ముందుకు వదులుతున్నాడు,వారిని కాదు దమ్ము ధైర్యం ఉంటే తూర్పు అభివృద్ధి బహిరంగ చర్చకు రావాలని ఆయన డిమాండ్ చేశారు. డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గ అభివృద్ధి పై చర్చకు రమ్మంటే గద్దె రామ్మోహన్ యెందుకు వెనకడుగు వేస్తున్నారు,తను చాల సార్లు గద్దె రామ్మోహన్ రావు కు తూర్పు అభివృద్ధి బహిరంగ చర్చకు రావాలని సవాల్ చేశాను కానీ ఆయన నుండి ఏనాడు సమాధానం రాలేదు.గద్దె రామ్మోహన్ ఇచ్చినస్క్రిప్టులు చదివితే పట్టాభి నీ రాళ్ళు,చెప్పులతో ప్రజలు కొడతారు,అవినాష్ పై పిచ్చి ప్రేలాపనలు చేస్తే తగిన బుద్ధి చెప్పుతమి ఆమె హెచ్చరించారు.

మేము చేసిన అభివృద్ధి పై ప్రతి ఒక్క దానికి మాకు లెక్కలు ఉన్నాయి,,నువ్వు చేసిన అభివృద్ధి కి దమ్ము ధైర్యం ఉంటే లెక్కలు చూపించలని ఆమె డిమాండ్ చేశారు.నాసిరకం రీటైనింగ్ వాల్ కట్టి అవినీతి చేసింది గద్దె రామ్మోహన్ కాదా అని ప్రశ్నించారు.కొండ ప్రాంతాల్లో రోడ్లు,మెట్లు,డ్రెయిన్లు నిర్మించిది అవినాష్ కాదా ,అవినాశ్ వేసిన రోడ్ల మీద నీవు ప్రచారం చేస్తున్నావు నీకు కనబడటం లేదా అభివృద్ధి అనేది.గద్దె అనురాధకి కళ్ళు కనపడటం లేనీ వారు నటించినట్లు నటిస్తూ పిచ్చి ప్రేలాపనలు మానుకో అని ఆమె అన్నారు సమావేశాల్లో పిచ్చి వాగుడు వాగుతున్నారు

రీటైనింగ్ వాల్ పై చర్చకు రమ్మంటే రావటం లేదు. ఫేక్ ప్రచారం చేస్తున్నారన్న టీడీపి నేతలుకి సిగ్గు మాలిన మాటలు మానుకోవాలి అన్నారు.వైసిపి హయంలో చేసినఅభివృద్ధి కళ్ళ ముందు కనిపిస్తుంటే,,గద్దె బ్యాచ్ కి వణుకు పట్టుకుంది.రీటైనింగ్ వాల్,పార్క్ లు, ట్యాంకు లు,,సిమెంట్ రోడ్లు,కొండ ప్రాంతాల్లో అభివృద్ధి పనులు చేసింది అవినాష్ అని ధైర్యంగా చెప్పగలం.ప్రజలు అందరూ అవినాష్ వైపే ఉన్నారని గద్దె కి మైండ్ బ్లాక్ అవుతుంది.యువకుడు తో పోటీ పడలేక సిగ్గు లేని ఆరోపణలు చేస్తున్నారు.నియోజకవర్గం లో జరిగిన అభివృద్ధి పై ఏ డివిజన్ కి రమ్మన్నా మేము రావటానికి సిద్ధంచర్చకు వచ్చే దమ్ము లేనప్పుడు సిగ్గుమాలిన ఆరోపణలు చెపించటం యెందుకు ఆమె సూచించారు.గద్దె రామ్మోహన్ నిజ స్వరూపం ఏమిటో ప్రజలకు తెలిసిపోయింది.గద్దె రామ్మోహన్ కు తూర్పు నియోజక వర్గం ప్రజలు మే 13 న గద్దె దీప్పటం ఖాయం అన్నారు. ఈ సమావేశం లో కార్పొరేటర్లు, రామిరెడ్డి, కొండా రెడ్డి,అంబేద్కర్, సుబ్బారావు,పాల్గొన్నారు.

# వైసీపీలోకి భారీగా చేరికలు

రాష్ట్రాల వారు సైతం అమలు చేస్తున్నారని, నాడు నేడు పథకం ద్వార సర్కారు బడుల రూపురేఖలు మార్చారని, అలాగే ప్రభుత్వ వైద్యశాలలను కార్పోరేట్ హాస్పిటల్స్ కు దీటుగా తయారు చేశారని, బడుగు బలహీన వర్గాల వారికి అండగా ఉంటూ వారి సంక్షేమానికి కృషి చేశారన్నారు. అలాగే నియోజకవర్గాన్ని ఉదయభాను అన్ని విధాలుగా అభివృద్ధి చేసారని తెలిపారు.



పార్టీలో చేరిన వారికి పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

### కరోనా సమయంలో సేవలు చేశామని

# వైసిపి పాలకులు గొప్పలు చెప్పుకోవడం వారి అవివేకం

**-మేనిఫెస్టో పేరుతో మరోసారి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మాయ చేస్తున్నాడు**

**-వైసీపీని ఇంటికి సాగనంపుదాం... బిజెపి, టిడిపి నాయకులు**

మచిలీపట్నం మేజర్ న్యూస్:ఎన్నికల సమయంలో మచిలీపట్నం నియోజకవర్గంలో వైసీపీ పాలకులు కరోనా సమయంలో ప్రజలకు ఏదో సేవ చేసామని గొప్పలు చెప్పుకుంటూ ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటు అన్నారు.కరోనా సమయంలో మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ యుద్ధప్రాతిపదికన దేశంలోని అన్ని రాష్ట్రాలను అప్రమత్తం చేస్తూ, ప్రజలను అప్రమత్తం చేస్తూ కరోనా వ్యాక్సిన్ అన్ని రాష్ట్రాలకు పంపించి ప్రజలను ఎంతో కాపాడారని వైసీపీ పాలకులు ముందుగా గుర్తుంచుకోవాలి అన్నారు.బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, పంతం వెంకట గజేంద్రర రావు, బిజెపి యువమోర్చా కృష్ణజిల్లా ప్రధాన కార్యదర్శి, వీరమల్లు అభినందన, తెలుగుదేశం పార్టీ కృష్ణాజిల్లా ప్రచార కార్యదర్శి, పి. వి. ఫణి కుమార్, టిడిపి నాయకుడు, కరగ్రహారం మాజీ ఎంపీటీసీ బోలెం అయోధ్య రామయ్య, టిడిపి నాయకుడు, చలమల శెట్టి రమేష్ బాబు లు సోమవారం పరాస్ పేటలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పంతం వెంకట గజేంద్ర ర రావు కార్యాలయంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశం వివరాలు..

ప్రధాని నరేంద్ర మోడీ చొరవతో కరోనా వ్యాక్సిన్ మన దేశం లోనే కాకుండా ప్రపంచ దేశాలకు కూడా పంపాము అన్నారు. ముఖ్యంగా మచిలీపట్నం నియోజకవర్గంలో వైసిపి పాలకులు కరోనా సమయంలో ఏదో సేవలు చేసేసామని ఎన్నికల సమయంలో గొప్పలు చెప్పుకుంటు న్నారని, అన్ని రాష్ట్రాలు కూడా కేంద్ర ప్రభుత్వ సూచనల మేరకు కరోనా సమయంలో సహాయ సహకారాలు అందించడం జరిగింది అన్నారు.అలాగే మచిలీపట్నం నియోజకవర్గంలో ప్రజలకు టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు కూడా కరోనా సమయంలో ప్రజలకు సేవలందించారన్న విషయాన్ని వైసీపీ పాలకులు గుర్తుంచుకోవాలి అన్నారు. టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు కరోనా సమయంలో ప్రజలకు



సహాయ సహకారాలు అందిస్తుంటే వైసీపీ పాలకులు మా నాయకులు, కార్యకర్తల మీద అక్కస్సుతో పెట్టిన కక్షపూరిత కేసులు ఈరోజు కు కూడా న్యాయస్థానాలలో పెండింగ్ లో ఉన్నాయని అన్నారు.ప్రజలు కష్టంలో ఉన్నప్పుడు పార్టీలకు అతీతంగా సేవ చేయడం మన కర్తవ్యం గా భావించాలి గాని, ఎన్నికల సమయంలో వైసీపీ పాలకులు గొప్పలు చెప్పుకుంటూ ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటని పాలకులు గ్రహించాలి అన్నారు.మేనిఫెస్టో పేరుతో మరోసారి జగన్మోహన్ రెడ్డి ప్రజలను మాయ చేస్తున్నాడు అన్నారు. గత మేనిఫెస్టోలో వైసీపీ పాలకులు 99 శాతం హామీలు అమలు చేశామని గొప్పలు చెప్పుకోవడం వారి అవివేకం అన్నారు. గత మేనిఫెస్టోలో జగన్మోహన్ రెడ్డి చెప్పిన విధంగా మద్య నిషేధం, జాబ్ క్యాలెండర్, డీఎస్సీ ఎక్కడ చేశారు అని విమర్శించారు.ఉద్యోగులకు సిపిఎస్ రద్దు చేస్తామని చెప్పిన వైసీపీ ప్రభుత్వం ఎక్కడ అమలు చేసింది అన్నారు. అమరావతి రాజధాని అని గత ఎన్నికలలో ప్రజలను వైసీపీ పాలకులు నమ్మించి ఓట్లు వేయించుకుని అధికారంలోకి రాగానే అమరావతి రాజధాని ను సర్వనాశనం చేయడం నిజం కాదన్నారు. పోలవరం ప్రాజెక్టు పూర్తి చేశారా అని ప్రశ్నించారు.కులాల కార్పొరేషన్లకు నిధులు అంటూ వైసీపీ పాలకులు మోసం చేసిన మాట నిజం కాదా అని ప్రశ్నించారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత గడిచిన ఈ ఐదు సంవత్సరాలలో రాష్ట్రానికి ఒక్క కొత్త పరిశ్రమ అయినా తీసుకొచ్చి యువ తకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించా రా అనే విషయాన్ని ప్రజలు కూడా గ్రహించాలి అన్నారు.

భగవద్గీత, బైబిల్, ఖురాన్ సాక్షిగా వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి మరో మాయ మేనిఫెస్టో ఈ ఎన్నికలలో విడుదల చేసి, పాత పథకాలకు పేర్లు మార్చి, లెక్కకు మిక్కిలి అప్పులు చేసి బటన్ నొక్కడం మినహా మరి ఏమీ చేయలేని జగన్మోహన్ రెడ్డి రాబోయే ఐదేళ్లలో అంటూ మరోసారి జనం చెవిలో పూలు పెట్టేందుకు ప్రయత్నించారని, జగన్మోహన్ రెడ్డి మోసపూరిత మేనిఫెస్టోను ప్రజలు ఎవరు నమ్మవద్దు అన్నారు.ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఇచ్చే సూపర్ సిక్స్ పథకాలు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయి అన్నారు.

వైసీపీ పాలనలో ఈ ఐదేళ్ల పాటు జగన్మోహన్ రెడ్డి తో పాటు వైసీపీ ప్రజా ప్రతినిధులు కూడా అరాచక పాలన చేశారని, ఈ ఎన్నికలలో వైసిపి పార్టీని ప్రజలు తరిమి కొట్టి ఎన్డీఏ కూటమి అభ్యర్థులను గెలిపించుకుని మన రాష్ట్రాన్ని అభివృద్ధి, సంక్షేమ పథంలో ముందుకు తీసుకు వెళ్లాలి అని ప్రజలను కోరుతున్నాము అన్నారు. మచిలీపట్నం నియోజకవర్గం,కృష్ణాజిల్లా అభివృద్ధి ఎన్డీఏ కూటమి అభ్యర్థులతోనే సాధ్యపడుతుంది అన్నారు.

# మొండితోక ప్రచార పర్వంలో సమస్యల వెల్లువ

**-అన్నింట రెండే ప్రధాన సమస్యలు**

**-మంచినీరు రావు మురికి నీరు పోవు**

కంచికచర్ల ఏప్రిల్ 29 మేజర్ న్యూస్ స్థానిక అంబేద్కర్ కాలనీలో నందిగామ శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు తనదైన శైలిలో సోమవారం ఎన్నికల ప్రచారం చేసుకుంటూ ముందుకు



సాగుతున్నారు.ఆయన ఎన్నికల ప్రచారంలో స్థానికంగా త్రాగునీరు మురికి కాలువల సమస్యలు ప్రధానంగా వినిపిస్తున్నాయి.ఏ కాలనీ కి వెళ్ళిన ఇవే సమస్యలు ఎమ్మెల్యేని వెంటాడుతున్నాయి.ఇప్పటివరకు ఆయన మోడల్ కాలనీ, ఇందిరా కాలనీ, వసంత కాలనీ, అంబేద్కర్ కాలనీలో ప్రచారం నిర్వహించారు. ఏ కాలనీ చూసిన ఇవే సమస్యలు ఎదురయ్యాయి .స్థానిక పంచాయతీ ప్రధానంగా ఈ సమస్యలపై దృష్టి పెట్టకపోవడం ప్రజల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విషయం తెలుసుకున్న శాసనసభ్యులు పంచాయితీ వారు ఈ సమస్యలపై దృష్టి పెట్టాల్సిందిగా ఆదేశిస్తున్నారే కానీ అమలు జరగటం లేదు. ఏళ్లు గడుస్తున్న కంచికచర్లని పట్టిపీడిస్తున్న మంచినీటి సమస్య మురుగు కాలువల సమస్య తీరటం లేదని ప్రజల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.చేసేది ఏమీ లేక ఎమ్మెల్యే మరో అవకాశం ఇవ్వండి అన్ని సమస్యలు తీరుస్తానంటూ ప్రచారం చేసుకుంటూ ముందుకు సాగుతున్నారు .గడిచిన ఐదేళ్లలో జరగని పనులు మరో ఐదేళ్లు అధికారం ఇస్తే జరుగుతాయా అని పలువురు ప్రశ్నిస్తున్నారు.



# అవినాష్ కుటుంబ సభ్యులు ప్రచారం

విజయవాడ తూర్పు,మేజర్న్యూస్:ఎన్నికల ప్రచారంలో భాగంగా తూర్పు నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్య అభ్యర్థి దేవినేని అవినాష్ కుటుంబ సభ్యులు నియోజకవర్గ పరిధిలోని 9వ డివిజన్,పటమటలంక మసీదు స్ట్రీట్ ప్రాంతాలలో దేవినేని సుధీర,15వ డివిజన్,రఘు రోడ్,అయ్యప్ప రోడ్, చల్లారావు రోడ్ , కాలనీ పాకలు,గమేళా బజార్ ప్రాంతాలలో దేవినేని క్రాంతి మరియు కేశినేని హైమలి వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి గడప గడపకు తిరిగి ఎన్నికల ప్రచారం చేసుకొంటూ ఫ్యాన్ గుర్తుకు రెండ్లు ఓట్లు వేయాలని ప్రజలను అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గ,9వ డివిజన్ ఇంచార్జ్ వల్లూరు ఈశ్వర ప్రసాద్,డివిజన్ అధ్యక్షులు,ముఖ్య నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



### ఆసిఫ్ ఆధ్వర్యంలో మహిళా నూతన కమిటీ నియామకం

విజయవాడ పశ్చిమం, మేజర్ న్యూస్ :ఎన్టీఆర్ జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా నూతన కమిటీ నియామకం. పశ్చిమ లో నూతనముగా



నియమితులైన మహిళా కమిటీ నాయకులు సోమవారం పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి షేక్ ఆసిఫ్ ని గడప గడప కార్యక్రమంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆసిఫ్ కి శాలువాలతో సత్కరించి ధన్యవాదాలు తెలియజేశారు. ఎన్టీఆర్ జిల్లా మహిళ ప్రధాన కార్యదర్శులుగా ఎండి సల్మా సుల్తానా, బత్తిన నాగపావని, కార్యదర్శిలుగా రుద్రపాటి స్రవంతి,తంగిరాల ప్రమీల,జాయింట్ సెక్రటరీగా పీతల పద్మమ్మ నియమితులయ్యారు.నూతన కమిటీ నియామ కాలకు సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి, జిల్లా అధ్యక్షుడు వెల్లంపల్లి శ్రీనివాసరావు,పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి ఆసిఫ్ కి పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు.

### వైసీపీలోకి అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షుడు

జగ్గయ్యపేట,ఏప్రిల్ 29,మేజర్న్యూస్: పట్టణంలోని వై,వైకాలనీకి చెందిన అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు కుంభం వెంకటేశ్వరరావు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విధివిధానాలు నచ్చి దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర



అధ్యక్షులు అంగడాల పూర్ణచంద్రరావు ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ జగ్గయ్యపేట శాసనసభ్యులు సామినేని ఉదయభాను సమక్షంలో పార్టీలో చేరారు. ఉదయభాను ఆయనకు పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దేశంలో ఎక్కడా లేనివిధంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తూ సామాజిక సాధికారతను సాధించారని అన్నారు. అలాగే నియోజకవర్గంలో ఉదయభాను కూడా అన్ని వర్గాల వారిని కలుపుకుపోతూ సామాజిక సాధికారతను చూపిస్తున్నారని తెలిపారు. అందు వల్ల తాను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విధివిధానాలు నచ్చి పార్టీలోకి చేరినట్లు తెలిపారు. కార్యక్రమంలో వైసీపీ శ్రేణులు పాల్గొన్నారు.

### వైసీపీ నుండి టిడిపిలోకి చేరిక

కంచికచర్ల ఏప్రిల్ 29 మేజర్ న్యూస్: మండల టిడిపి అధ్యక్షుడు కోగంటి బాబు ఆధ్వర్యంలో కంచికచర్ల అరుంధతి కాలనీకి చెందిన 5 కుటుంబాల వారు వైసీపీని వీడి టిడిపిలోకి చేరారు. వీరితోపాటు ఒకవాలంటరీ కూడా వైసీపీ నుండి టిడిపి లోకి సోమవారం చేరారు. వీరంతా వీర్లపాడు మండలం పెద్దాపురం గ్రామ%శీ% లోగల దాములూరు మధు ఇంటి వద్ద ఎన్నికల ప్రచారంలో ఉన్న ఎన్డీఏ కూటమి అభ్యర్థితంగిరాల సౌమ్య సమక్షంలోవైసీపీని వీడి టిడిపిలో చేరారు. వీరికి తంగిరాల సౌమ్య పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగాఆహ్వానించారు.ఈసందర్భంగా తంగిరాల సౌమ్య మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమని ప్రజలు గ్రహించి టిడిపిలోకి చేరుతున్నారన్నారు.నూతనంగా పార్టీలో చేరినవారు పార్టీ విజయం కోసం కృషి చేయాలి అన్నారు.అరుంధతి కాలనీ కి చెందిన వాలంటీర్ శేషం రాజు, తదితరులు పార్టీ తీర్థం పుచ్చుకున్నారు ఈ కార్యక్రమంలో కోగంటి బాబు, శేషం కనకరత్నం, నగిరికంటి ఏసోబు, శేషం ప్రభాకర్, కొండూరు శరత్, శేషం ముత్తయ్య, మంగళపూడి ప్రవీణ్, గొర్రెపాటి గాంధీ, శేషం రమేష్, దోప్పలపూడి స్టీవ్ తదితర నాయకులు పాల్గొన్నారు.



సూర్య
www.suryaa.com
మంగళవారం 30 ఏప్రిల్ 2024

## సుబ్రమణ్యం నామినేషన్ ఉపసంహరణ

విజయవాడ సెంట్రల్, మేజర్ న్యూస్:లివెలంపల్లి తో కలిసి పని చేస్తాను అను వెల్లడించిన పోపూరి సుబ్రమణ్యం,జగనన్న నాయకత్వంలో వెలంపల్లి



గెలుపుకి కృషి చేస్తాను ప్రకటించిన సుబ్రమణ్యం.సోమవారం నాడు నామినేషన్ ఉపసంహరణ చేసుకొని వెలంపల్లి శ్రీనివాసరావును సుబ్రమణ్యం కలిశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సి రుహుల్లా,ఛాంబర్ అఫ్ కామర్స్ అధ్యక్షులు కొనకళ్ల విద్యాధరరావు,ప్రముఖ న్యాయవాది కోటంరాజు వెంకటేష్ శర్మ తదితరులు ఉన్నారు.

## దివంగత నేత కాగితకు ఘన నివాళులు

పెడన,మేజర్ న్యూస్: దివంగత నేత నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు కాగిత వెంకట్రావు నేటికీ ప్రజల గుండెల్లో ఉన్నారని మరియు తమ కళ్ళ ముందు ఉన్నట్టే ఉన్నారని ఆయన చేసిన ఎనలేని అభివృద్ధి పనులు ,సేవలు మరువలేవని టిడిపి మండల అధ్యక్షులు శలపాటి ప్రసాద్ అన్నారు. ఏ మేరకు



కాగిత వెంకట్రావు తృతీయ వర్ధంతి సందర్భంగా స్థానిక తోట మూలలో గల తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ కాగిత వెంకట్రావు నియోజకవర్గం లో ప్రజలలో మమేకమై ఉండేవారని ఆయన శాసనసభ్యులుగా ఎంతో అభివృద్ధి పనులు చేశారని ప్రతి ఒక్కరికి నేటికీ కళ్ళముందే ఆయన ఉన్నట్లు అనిపిస్తుందని అన్నారు. నియోజకవర్గానికి ఆయన చేసిన సేవలు ఎనలేనివని పలువురు కొనియాడారు .ఈ కార్యక్రమంలో టిడిపి మండల ప్రధాన కార్యదర్శి సీరం ప్రసాదు, జడ్పిటిసి అర్జ వెంకట నగేష్, బొడ్డు చినబాబు, తదితరులు ఉన్నారు.

### షేక్ ఆసిఫ్ కు మద్దతు తెలిపిన
## రాష్ట్ర ముస్లీం ఐక్య వేదిక సభ్యులు

విజయవాడ పశ్చిమం, మేజర్ న్యూస్:విజయవాడ పశ్చిమ నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయంలో సోమవారం రాష్ట్ర ముస్లింఐక్యవేదిక రాష్ట్ర సంయనకర్త అహ్మద్ భాయ్( చందన్) ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు జాఫర్ పులి, నగర అధ్యక్షులు రహీం ఖాన్ లు పశ్చిమ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి షేక్ అసిఫ్ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం శాలువాలతో సత్కరించారు. జరగబోయే ఎన్నికల సంగ్రామంలో ముస్లిం ఐక్యవేదిక రాష్ట్ర కమిటీ విజయవాడ పశ్చిమ అభ్యర్థి ఆసిఫ్ కి పూర్తి మద్దతుగా, గెలుపే ధ్యేయంగా పనిచేస్తామని జగన్మోహన్ రెడ్డిని మరల ముఖ్యమంత్రి చేసుకుంటామని,175 కి 175 దిశగా ముందుకు సాగుతామని, ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలందరినీ కలుపుకొని జగన్ కి,ఆసిఫ్ కి సహకరిస్తామని తెలియజేశారు. రాష్ట్ర కోశాధికారి సలావుద్దీన్, రాష్ట్ర అధికార ప్రతినిధి సయ్యద్ ఖలీల్, రాష్ట్ర కార్యదర్శి. సయ్యద్ నూర్, ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రెహమాన్, ఉపాధ్యక్షుడు అబ్దుల్లా, సహాయ కార్యదర్శి అహ్మద్, మహిళా అధ్యక్షురాలు షేక్ నసీమా, కృష్ణా జిల్లా ప్రధాన కార్యదర్శి సద్దాం ఖాన్, పర్చూరు నియోజకవర్గ అధ్యక్షులు నాగూర్ వలి తదితరులు మైనారిటీలు పాల్గొన్నారు.



## డపగడపకు కార్యక్రమంలో పాల్గొన్న వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి షేక్ ఆసిఫ్

విజయవాడ పశ్చిమం, మేజర్ న్యూస్ : విజయవాడ పశ్చిమ నియోజకవర్గం గడపగడప కార్యక్రమంలో భాగంగా 39వ డివిజన్ కార్పొరేటర్ గుడివాడ నరేంద్ర ఆధ్వర్యంలో పశ్చిమ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి షేక్ ఆసిఫ్ గడపగడపకు వెళ్లి డివిజన్లోని ప్రతి ఇంటికి ప్రతి



గడపకు జగన్మోహన్ రెడ్డి చేస్తున్న సంక్షేమ అభివృద్ధి వివరిస్తూ ముందుకు సాగారు.ఆసిఫ్ మీడియాతో మాట్లాడుతూ ఎమ్మెల్యే అంటే ఎలా ఉండాలో చూపిస్తారా సుజనా చౌదరి గారు..? గతంలో ఎమ్మెల్యే కన్నా పెద్ద పదవుల్లో ఉన్నారు కదా రాజ్యసభ సభ్యుడిగా, కేంద్రమంత్రిగా అప్పుడు ఏం చూపించారు సార్ మీరు?. 12ఏళ్లు రాజ్యసభ సభ్యుడిగా, కేంద్రమంత్రిగా ఉన్న సమయంలో ఒక్కటంటే ఒక్క మంచిపని విజయవాడకు గాని, ఉమ్మడి కృష్ణా జిల్లాకు గానీ చేశారా? పదవిని అడ్డం పెట్టుకుని పేదలు కష్టపడి పైసాపైసా బ్యాంకుల్లో దాచుకున్న సొమ్మును లూటీ చేశారు. కొత్తగా ఏం చూపిస్తారు మీరు? అని ప్రశ్నించారు. ఆర్థిక నేరాలు ఎలా చేయాలో చూపిస్తారా? బ్యాంకులకు బురిడీ కొట్టి దొరికిపోతే కేసుల నుంచి తప్పించుకోవడానికి రాత్రికి రాత్రే పార్టీ మారి కేసుల విచారణ జరగకుండా అడ్డకోవడం ఎలా అని చూపిస్తారా? , మా పశ్చిమ నియోజకవర్గ ప్రజలు చాలా తెలివిగల వారు మీ బురిడీ మాటలు నమ్మరు. మీకు మా నియోజకవర్గం ప్రజలు కచ్చితంగా మే 13న ఓటు రూపంలో చుక్కలు చూపిస్తారనీ అన్నారు. మీరు కులాలు, మతాలు కూడు పెట్టవు అంటున్నారే ఆ మాటలు మాట్లాడే నైతిక అర్హత మీకు ఉందా అని ప్రశ్నించారు.మీ పేరు వెనక కులాన్ని తగిలించుకుని ఇవాళ మీరు ఒక కులం వారితో



మీటింగ్ పెట్టి ఆ మాటలు ఎలా మాట్లా దగలి గారు. అంటే మీరు చెప్పేదానికి ఆచరించేదానికి అసలు సంబంధం ఉండదా? ఇవేమీ తెలుసు కోలేనంత అమాయకులు మా పశ్చిమ నియోజ కవర్గ ప్రజలు అనుకుంటున్నారా?

ఇక మతం పేరుతో రాజకీయం చేసే పార్టీ మీ పార్టీ అనేది చిన్నపిల్లవాడిని అడిగినా చెబుతారు. మీకు చేతనైతే దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రసాదించిన ముస్లింఫోర్ పర్సెంట్, రిజర్వేషన్లు కొనసాగిస్తాం.ఆహారపు అలవాట్ల పేరుతో క్రైస్తవులు, దళితులపై దాడులు చేయబోం అని మీ బీజేపీ మేనిఫెస్టోలో పెట్టించండి.ఇతర ప్రాంతాలలో చెప్పినట్లు చెబితే మా పశ్చిమ నియోజకవర్గం ప్రజలు నమ్మరు. ఇప్పటికే మత రాజకీయాలకు పాల్పడే ఎన్డీఏ కూటమికి ఓటు ఎందుకు వేయాలి అని మహిళలు నిలదీస్తున్నారు. మతతత్వ బీజేపీతో కలిసి ప్రచా రానికి రావడాని మీ మాతృ పార్టీ ఎంపీ అభ్యర్థి సైతం భయపడుతున్నారు. మీ తెలివితేటలు అన్నీ ఉపయోగించి బ్యాంకులను మోసం చేసి తెచ్చిన సొమ్మతో రోడ్ల వెంట తిరిగే కోళ్లకు పంచదార చేసి పెంచుతున్నారనీ, అంతే గాని కులం, మతం అని నీతులు చెప్పకండి మీకు ఆ అర్హత లేదనీ అన్నారు.కులం, మతం, పార్టీ, ప్రాంతం చూడ కుండా అర్హులు అందరికీ సంక్షేమ ఫలాలను వారి ఇంటి వద్దకే చేర్చిన ప్రభుత్వం మాది. ప్రజలందరి మద్దతు మా ముఖ్యమంత్రి జగనన్నకు, మాకు మాత్రమే ఉంటుంది. ప్రతి ఇంటికీ వెళ్లి ఓటు అడిగే హక్కు మాకు మాత్రమే ఉంది. గుర్తుపెట్టుకోండి జగనన్న సంక్షేమం అభివృద్ధి పథకాల ప్రభుత్వం ఇది అని తెలియజేసినారు.ఈ కార్యక్రమంలో దుర్గగుడి చైర్మన్ కర్నాటి రాంబాబు, కార్పొరేటర్లు, చలపతిరావు, చైతన్య రెడ్డి,డివిజన్ నాయకులు ఏలూరు వెంకన్న, బీవీ రెడ్డి, బోండా సాంబశివరావు, అంబడి పూడి శ్రీకాంత్, బొర్రా నరసింహారావు, రాజవరపు వెంకట్, కే లక్ష్మి,చిన్న కోటేశ్వరరావు నాయకులు పాల్గొన్నారు.

## ఎండ తీవ్రతను సైతం లెక్కచేయకుండా కొనసాగుతున్న ఎమ్మెల్యే వసంత ప్రచారం

**-గుంటుపల్లిలో వసంత కృష్ణప్రసాద్‌కి బ్రహ్మారథం**
**-అడుగడుగునా మహిళల హారతులు**
**-డప్పులు, డీజేలతో హోరెత్తిన ప్రచార ర్యాలీ**

ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 29,మేజర్న్యూస్:మైలవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ మహాకూటమి అభ్యర్థి, స్థానిక ఎమ్మెల్యే వసంత వెంకట



కృష్ణప్రసాద్ గారి ప్రచారం లెక్కచేయకుండా కొనసాగుతోంది.ఇబ్రహీంపట్నం మండలంలోని గుంటుపల్లిలో సిట్టింగ్ ఎమ్మెల్యే, బీజేపీ జనసేన బలపర్చిన టీడీపీ కూటమి మైలవరం ఎమ్మెల్యే అభ్యర్థి వసంత వెంకట కృష్ణ ప్రసాద్ గారికి కు ప్రజలు బ్రహ్మరథం పట్టారు.సోమవారం ఆయన గుంటుపల్లిలో నిర్వహించిన ఎన్నికల ప్రచారం కోలాహలంగా కొనసాగింది. ప్రచార రథంపై ఎమ్మెల్యే అభివాదం చేస్తూ సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.గుంటుపల్లి గ్రామంలో మహిళలు అడుగడుగునా హారతులు ఇచ్చి స్వాగతం పలికారు. డప్పుల మోత, డీజే సౌండ్ తో ప్రచార ర్యాలీ హోరెత్తింది. ఓ వైపు ఎండ తీవ్రతను సైతం లెక్కచేయకుండా టీడీపీ కార్యకర్తలు, మహిళలు ప్రచార ర్యాలీలో ఉత్సాహంగా పాల్గొన్నారు.రైల్వే రోడ్డులో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్, మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహాలకు ఎమ్మెల్యే వసంత పూలమాలలు వేసి



నివాళులర్పించారు. ఇదే రోడ్డులో టీడీపీ ఎన్నికల కార్యాలయాన్ని ప్రారంభించారు. ప్రచారంలో వసంత వెంట జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్ చార్జి అక్కల గాంధీ గారు, బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ నూతులపాటి బాలకోటేశ్వరరావు గారు తదితరులు ఉన్నారు.

## 24వ డివిజన్ లో ఓట్లు అభ్యర్దించిన ఎమ్మెల్యే మల్లాది విష్ణు,వెలంపల్లి రాఘవ

విజయవాడ సెంట్రల్, మేజర్ న్యూస్: వైఎస్ఆర్సిపి సెంట్రల్ నియోజకవర్గ అభ్యర్థి వెలంపల్లి శ్రీనివాసరావు,అభ్యర్థిత్వాన్ని బలపరుస్తూ ఎమ్మెల్యే మల్లాది విష్ణు,వెలంపల్లి సోదరుడు వెలంపల్లి రాఘవ,తదితర కుటుంబ సభ్యులు 24వ డివిజన్ కార్పొరేటర్ కుక్కల అనిత రమేష్ తో కలిసి స్థానిక గిరిపురం తదితర ప్రాంతాలలో పర్యటించి ప్రతి ఇంటికి వెళ్లి వెలంపల్లి శ్రీనివాసరావు,కేశినేని నాని ని ఆదరించి ఫ్యాన్ గుర్తు పై ఓటు వేసి అఖండ మెజారిటీ తో గెలిపించాలని కోరారు.జగనన్న నిలబెట్టిన మన అభ్యర్థి వెలంపల్లి శ్రీనివాసరావుని, కేశినేని నాని నియోజకవర్గ ప్రజలు అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో 24వ డివిజన్ వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు కార్యకర్తలు వెలంపల్లి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





# టీడీపీ సూపర్ 'సిక్స్' పథకాలతో జగన్ ఔట్

## 8వ డివిజన్ ఎన్నికల ప్రచారంలో గద్దె రాజేష్, గద్దె క్రాంతి

విజయవాడ తూర్పు , మేజర్ న్యూస్ : చంద్రబాబునాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలతో వైఎస్. జగన్మోహన్ రెడ్డి వచ్చే ఎన్నికల్లో ఔట్ అయ్యి పొరుగు రాష్ట్రాలకు పారి పోవాల్సిందేనని గద్దె రామమోహన్ కుమారుడు గద్దె రాజేష్, గద్దె క్రాంతి అన్నారు. 2019 ఎన్నికల్లో ఇచ్చిన హామీలను సరిగా అమలు చేయలేని జగన్మోహన్ రెడ్డి 2024 సంవత్సరంలో ఆ పథకాలనే ఎక్కువ మొత్తంలో నగదును అంద చేస్తానంటే ప్రజలు నమ్మే స్థితిలో ప్రజలు లేరని అన్నారు. తూర్పు నియోజకవర్గ పరిధిలోని 8వ డివిజన్ పెట్టెంగేల్ పేట రాజధాని టీ స్టాల్ ఏరియాలో సోమవారం గద్దె రామమోహన్ కుమారుడు గద్దె రాజేష్, గద్దె క్రాంతి, గద్దె హేమాన్ను ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జనసేన, బీజేపీ నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్ళి చంద్రబాబునాయుడు అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేసే సంక్షేమ పథకాల గురించి, వాటి వల్ల జరిగే లబ్దిని గురించి విపులంగా కరపత్రాలను అందచేసి వివరించారు. ఈ సందర్భంగా గద్దె రాజేష్, గద్దె క్రాంతి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రజలు అమాయకులు, ఏమిచెప్పినా నమ్ముతారనే ఆలోచనల్లో వైఎస్. జగన్మోహన్ రెడ్డి ఉన్నారని అన్నారు. 2019 సంవత్సరంలో జరిగిన ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ఏ ఒక్క హామీని సమర్థవంతంగా అమలు చేయలేదన్నారు. అమ్మఒడి కుటుంబంలో అందరికి ఇస్తానని చెప్పిన జగన్ కుటుంబంలోని ఒక విద్యార్థికి కేవలం రూ.13 వేలు ఇచ్చాడని చెప్పారు. ఆ రూ.13 వేలు కూడా అర్హులైన అందరికి కాకుండా చిన్న పాటి కారణాలు



చూపించి ఎక్కువ మందిని అనర్హుల జాబితాలో చేర్చారన్నారు. ఒక గజం స్థలం ఎక్కువుగా ఉందని, రేషన్ కార్డులో పేరు లేదని, కరెంట్ బిల్లు ఎక్కువుగా ఉందని, ఆదాయపు పన్ను కడుతున్నారని, ప్రభుత్వంలో కాంట్రాక్టు ఉద్యోగం చేస్తున్నారనే సాకులు చూపించి ప్రభుత్వ పథకాలకు అందకుండా చేశారన్నారు. ఎన్టీఆర్ హాయం నుంచి ఫించన్లు పొందుతున్న వారికి కూడా జగన్మోహన్ రెడ్డి పాలనలో ఫించన్లు రద్దు చేశారన్నారు. వచ్చే ఎన్నికల్లో గెలిపిస్తే అమ్మఒడి సొమ్మును రూ.17లకు పెంచి ఇస్తానని జగన్ చెప్పడాన్ని చూసి తల్లులు నవ్వుకుంటున్నా రన్నారు. మద్యనిషేదం చేస్తానని చెప్పిన జగన్ ఆయనే సొంతంగా బినామీ పేర్లతో మద్యం తయారు చేయించి రాష్ట్రంలో విక్రయించి సొమ్ము చేసుకుంటున్నాడన్నారు. ఈ విషయాలు ప్రజలకు తెలియవని అనుకుంటూ ప్రజలను మరోసారి మోసం చేద్దామని జగన్ మ్యానిఫెస్టోను ప్రకటించాడన్నారు. ఆ మ్యానిఫెస్టోలో ఏ ఒక్క అంశాన్ని ప్రజలు నమ్మి జగన్కు ఓటు వేసే పరిస్థితి లేదన్నారు. చంద్రబాబునాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలకు ప్రజలు ఎప్పుడో ఆకర్షితులు అయ్యారని, వచ్చే ఎన్నికల్లో సైకిల్ కు ఓటు వేసి సూపర్ సిక్స్ పథకాలు అందుకోడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. జనసేన, బీజేపీ బలపరిచిన తూర్పు నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్ధి గద్దె రామమోహన్ ను, ఎంపీ అభ్యర్ధి కేశినేని శివనాథ్ కు సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలపించాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ చెన్నుపాటి ఉషారాణి జాస్తి లక్ష్మీపతి, మల్లెల రామకృష్ణ, తంగిరాల పొలు, ధూళిపాళ్ళ రమేష్, మెరకనపల్లి నాగేశ్వరరావు, గద్దె రంగారావు, నారు రామారావు, జంతిక నాగేంద్రమ్మ, మల్లవరపు జ్యోతి, మల్లెల రమేష్ తదితరులు ఉన్నారు.

# పద్మశాలీలకు రాజకీయంగా గుర్తింపునిచ్చింది వైసిపి ప్రభుత్వం మాత్రమే: సామినేని

జగ్గయ్యపేట, ఏప్రిల్ 29, మేజర్ న్యూస్: పట్టణంలోని జె ఆర్ సి కాలేజ్ రోడ్డు లో ఎస్ఎల్ఎస్ కళ్యాణ మండపం నందు నియోజకవర్గ పద్మశాలీల ఆత్మీయ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట శాసనసభ్యులు సామినేని ఉదయభాను ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉదయభాను



మాట్లాడుతూ పద్మశాలీలను రాజకీయంగా గుర్తింపునించింది వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీనే అని మార్కెట్ యార్డ్ డైరెక్టర్, ఆలయ డైరెక్టర్, కౌన్సిలర్లుగా, ఎంపిటీసీలు, ఎంపీపీలుగా రాజకీయంగా ఎదిగేందుకు కృషి చేశామన్నారు. 20 లక్షల రూపాయలతో పద్మశాలీల స్మశాన వాటికను అభివృద్ధి చేశామన్నారు. రానున్న రోజుల్లో పద్మశాలీల కోసం కళ్యాణమండపం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, ఎన్టీఆర్ జిల్లా చేనేత విభాగం అధ్యక్షులు పెంటీ శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు ఆకుల శ్రీకాంత్ బాజీ, నియోజకవర్గ బీసీ సంఘం అధ్యక్షులు కోసూరి ప్రహ్లాద్, మహిళా అధ్యక్షురాలు మునిని రాజ్యలక్ష్మి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గోలి రామేశ్వరి, తిరుపతమ్మ తల్లి దేవస్థానం డైరెక్టర్ పోలాది వెంకటరమణ, కోస్తా జిల్లాల పద్మశాలిల అధ్యక్షులు కోసూరి సుబ్రమణ్యం శైలజ, మాజీ సర్పంచ్ గుర్రం నరసింహారావు, పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు పెనుమల్లి చంద్రమౌళి, పద్మశాలి సంఘం నాయకులు హరికృష్ణ, గుడ్ల రామారావు, రామచంద్రరావు, మునిసీ శివ, దేవరశెట్టి వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# 1వ డివిజన్ లో ఓట్లు అభ్యర్ధించిన వెలంపల్లి

విజయవాడ సెంట్రల్, మేజర్ న్యూస్: సెంట్రల్ నియోజకవర్గం వైస్సార్సీపీ అభ్యర్థి వెలంపల్లి శ్రీనివాసరావు,సోమవారం నాడు నియోజకవర్గం లో స్థానిక 1వ డివిజన్ గుణదల హనుమాన్ నగర్ తదితర ప్రాంతాలలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ ఉద్దంటి సునీత సురేష్,మరియు ఫ్లోర్ లీడర్ అరవ సత్యంతో మరియు తదితరులతో కలిసి ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలతో మాట్లాడుతూ ఓట్లను అభ్యర్ధించారు. ఫ్యాన్ గుర్తుకి ఓట్లు వెయ్యాలని



అభ్యర్ధించారు. ఈ సందర్బంగా వెలంపల్లి మాట్లాడితూ డివిజన్ పర్యటనలో భాగంగా 1వ డివిజన్ పరిధిలో పర్యటించడం జరిగిందన్నారు. ప్రతి ఇంట్లో సీఎం జగన్ సంక్షేమ పథకాలు అందాయన్నారు. సీఎం జగన్ మళ్ళీ గెలిస్తేనే పథకాలు వస్తాయని స్థానికులు చెబుతున్నార న్నారు. అభివృద్ధి అంటేనే సీఎం జగన్ అని కొనియాడారు. గుణదల పర్యటనలో స్థానికుల



నుంచి అపూర్వమైన స్వాగతం లభిస్తుందన్నారు. ప్రజలకు మేలు చేసిన ప్రభుత్వం సీఎం జగన్ ప్రభుత్వం అని అన్నారు. పేదవారి అభ్యున్నతకు పెద్దపీట వేసింది వైసిపి ప్రభుత్వం అని అన్నారు. ఈ కార్యక్రమంలో 1వ డివిజన్ సీనియర్ నాయకులు వివిధ డివిజన్ల కార్పొరేటర్లు డివిజన్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

సత్యనారాయణపురంలో ఓట్లు అభ్యర్ధించిన వెలంపల్లి అల్లుడు చక్రవర్తివైఎస్ఆర్సిపి సెంట్రల్ నియోజకవర్గ అభ్యర్థి వెలంపల్లి శ్రీనివాసరావు అభ్యర్థిత్వాన్ని బలపరుస్తూ వారి అల్లుడు మంచు కొండ చక్రవర్తి,కుమార్తె సాయి అశ్విత తదితర కుటుంబ సభ్యులు 33వ డివిజన్ కార్పొరేటర్ శర్వాణి మూర్తితో కలిసి స్థానిక సత్యనారాయణ పురం ఏరియా తదితర ప్రాంతాలలో పర్యటించి ప్రతి ఇంటికి వెళ్లి వెలంపల్లి శ్రీనివాసరావు ని ఆదరించి ఫ్యాన్ గుర్తు పై ఓటు వేసి అఖండ మెజారిటీ తో గెలిపించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో రాందేవ్ గుప్తా 33వ డివిజన్ వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు కార్యకర్తలు వెలంపల్లి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## మహా సుదర్శన యాగంలో పాల్గొన్న ఎమ్మెల్యే మొండితోక

కంచికచర్ల ఏప్రిల్ 29 మేజర్ న్యూస్ స్థానిక అన్నపూర్ణ సమేత కాశి విశ్వేశ్వర స్వామి ఆలయం శివాలయంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి



శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ విశ్వక్సేన మహా సుదర్శన యాగంలో పాల్గొని పూజలు చేశారు. తిరుపతి నుండి విచ్చేసిన అర్చకులు ఎమ్మెల్యే చే జ్వాలాతోరణం, విజయ గణపతి, పూర్ణహుతి పూజలు జరిపించి వేద ఆశీర్వచనాలు అందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## లారీ ఓనర్స్ అసోషియేషన్ సభ్యులతో ఆత్మీయ సమావేశం

విజయవాడ తూర్పు,మేజర్ న్యూస్: విజయవాడ లారీ ఓనర్స్ కళ్యాణ మండపం నందు లారీ ఓనర్స్ అసోషియేషన్ సభ్యులతో జరిగిన ఆత్మీయ సమావేశంలో తూర్పు నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దేవినేని అవినాష్



పాల్గొని డ్రైవర్ల సంక్షేమం కోసం వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు చూసి ఈ ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి గారికి మద్దతు గా నిలవాలని అవినాష్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లారీ ఓనర్స్ ప్రెసిడెంట్ లక్ష్మీ స్వామి,సభ్యులు, అల్లడ సత్యనారాయణ, చెన్నుపాటి వాజీద్, ఈశ్వర ప్రసాద్, మరియు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## మైనారిటీలకు అండగా బోండాఉమా

### –కూటమి ప్రభుత్వంతోనే మైనారిటీలకు మేలు జరిగింది
### –టిడిపి గెలుపే మైనారిటీల గెలుపు

విజయవాడ సెంట్రల్, మేజర్ న్యూస్: సెంట్రల్ నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో కష్టపడి పని చేసిన కార్యకర్తలను గుర్తించి వారిని గౌరవించి నియామక పాత్రలను అందిచి నియోజకవర్గ మరియు పార్లమెంటు నాయకులుగా బాధ్యతలు అప్పగించిన బోండాఉమా ఈసందర్భంగా బోండాఉమా మాట్లాడుతూ గత కూటమి ప్రభుత్వంలోనే మైనారిటీలు అభివృద్ధి చేంద్యారు 2019లో మైనారిటీ ఓట్లతో గెలిచి గద్దేనెక్కిన జగన్ రెడ్డి మైనారీలను అదపాతలనికి తొక్కుతూ గతంలో టిడిపి ప్రభుత్వ హయాంలో ఇచ్చే దుల్హన్ పథకం,రంజాన్ తోఫా,మౌజన్ ఇమామ్ ల జీతలు, ఖబ్రస్తాన్ ల మరమ్మతులు,మైనారిటీ విదేశీ విద్యా,దుఖాన్ మఖాన్ పథకం,రోష్నీ పథకలతో పాటు మైనారిటీ కార్పొరేషన్ నుంచి ఇచ్చే సబ్సిడీలోన్లు జగన్ రెడ్డి ఆపేసి మైనారీటిలను ఎందుకు మోసం చేశాడొ చెప్పాలని బోండాఉమా డిమాండ్ చేస్తూ రేపు వచ్చేది కూటమి ప్రభుత్వమేఅని కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత తెలుగుదేశం పార్టీ మైనారిటీలకు అండగా నిలబడి గతంలో కంటే కూడా ఇంక మెరుగైన సేవలపథకాలతో పాటు మెరుగైన పథకాలు అందించే బాద్యత తెలుగుదేశం పార్టీ తీసుకుంటుంది అని హామీ ఇస్తు షేక్ సుబానికి పార్లమెంటు మైనారిటీ కార్యనిర్వాహక కార్యదర్శిగా,షేక్ బాజీకి సెంట్రల్ నియోజకవర్గ మైనారిటీ ఉపాధ్యక్షుడిగా,దిల్ ఫికర్అలి కి సెంట్రల్ నియోజకవర్గ మైనారిటీ కార్యనిర్వాహక కార్యదర్శిగా, షేక్ గౌస్ కి సెంట్రల్ నియోజకవర్గ మైనారిటీ కార్యనిర్వాహక కార్యదర్శిగా, షేక్ రఫీ కి 30వ డివిజన్ అద్యక్షుడిగ నియామక పాత్రలను అందించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గౌస్ భాషా,అధికార ప్రతినిధి బడేబాజీ,షేక్ నాగుల్ మీరా,షేక్ బుడేభాయ్,మైనారిటీ నాయకులు కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.



## మొండితోక జగన్మోహనరావుకు మద్దతు తెలిపిన జై భీమ్ శ్రీనివాస్

నందిగామ, ఏప్రిల్ 29, మేజర్ న్యూస్: వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు కి తెలుగు రాజ్యాధికార సమితి పార్టీ తరపున ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ విత్ డ్రా చేసుకొని జై భీమ్ శ్రీనివాస్ మద్దతు తెలియజేశారు.దళితులకు దళిత పల్లెలకు మరింత



మేలు జరిగే విధంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి తీసుకున్న నిర్ణయాలకు మేనిఫెస్టోలో చేర్చిన అంశాలకు ఆకర్షితుడినై జగనన్నకు దళిత జాతి తరపున మద్దతు తెలుపుతున్నాం అన్నారు.రాష్ట్రంలోని ప్రతి దళితవాడను ప్రత్యేక పంచాయతీగా ఏర్పాటు చేస్తానన్న ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆలోచనకు మద్దతు తెలుపుతున్నాం,దళితులు తరపున వైయస్ జగన్ నాయకత్వాన్ని బలపరుస్తాం అన్నారు.పట్టణంలోని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ స్థానిక వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి నిర్వహించిన సమావేశంలో తన అభిప్రాయాన్ని జై భీమ్ శ్రీనివాస్ వెల్లడించారు.

## గ్లాసు గుర్తుకు ఓటెయ్యండి, గ్లాసుతో చల్లని మజ్జిగ తాగండి

విజయవాడ ,మేజర్ న్యూస్: జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చూపిన సేవా మార్గంలో ప్రజలకు సేవ చెయ్యాలి అనే ఉద్దేశంతో వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేలా భాస్కరపురంలో జనసేన నేత శాయన శివయ్య ఆధ్వర్యంలో జనసేన ఎన్నికల గుర్తు గ్లాసు గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరుతూ



వినూత్నంగా గ్లాసులు చేయించి ప్రజలను ఓట్లు అడుగుతూ సోమవారం మజ్జిగ పంపిణీ చేశారు. ఈ మజ్జిగ పంపిణీ కార్యక్రమం ప్రతిరోజు ప్రజల దాహార్తిని తీరుస్తూ గ్లాసు గుర్తుకు ఓటు వేయాలని కోరుతూ భాస్కరపురం గాంధీ బొమ్మ దగ్గర మజ్జిగ పంపిణీ చేయడం జరుగుతుందని జనసేన నేత శాయన శివయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పి. వి. ఫణి కుమార్, చలమలశెట్టి ఆదికిరణ్, చలమలశెట్టి రమేష్, బోలెం అయోధ్య రామయ్య, బిజెపి రాష్ట్ర నాయకుడు, పంతం వెంకట గజేంద్ర ర రావు తదితరులు పాల్గొన్నారు.

## నేడు వెనిగండ్ల రాము, వల్లభనేని బాలశౌరి రోడ్ షో

గుడివాడ, మేజర్ న్యూస్: బందరు పార్లమెంట్ సభ్యులు, జనసేన ఎంపీ అభ్యర్థి వల్లభనేని బాలశౌరి, గుడివాడ అసెంబ్లీ నియోజకవర్గం టిడిపి అభ్యర్థి వెనిగండ్ల రాము ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈ నెల 30వ తేదీ మంగళవారం ఉదయం 8గంటలకు రోడ్ షో నిర్వహిస్తున్నట్లు సంబంధిత పెద్యాల్ను పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దింట్యాల రాంబాబు తెలియజేశారు. 28వ వార్డు వాంబేకాలనీ నుండి రోడ్డు షో ప్రారంభమై ఇందిరానగర్ కాలనీ, న్యూ ఇందిరానగర్ కాలనీ మీదుగా బేతవోలు కొత్త వంతెన మీదుగా 27వ వార్డు, 29వ వార్డులో పర్యటన కొనసాగుతుందన్నారు. కామక్షమ్మ గుడిమీదుగా 26వ వార్డులోకి పర్యటన వెళ్తుందన్నారు. 1.30కు భోజన విరామం, అనంతరం 3.30కు పర్యటన తిరిగి ప్రారంభించి 30వవార్డు ధనియాలపేట రజక చెరువు వద్ద రోడ్ ప్రారంభించబడుతుంది. వాసవాంబ రైస్ మిల్ మీదుగా రైలు గేటుదాటి 22వ వార్డు రైలుపేట మీదుగాపెదఎరుకపాడు, వార్ఫ్ రోడ్డు మీదుగా 26వ వార్డులో ప్రవేశిస్తుందన్నారు. అనంతరం 27వ వార్డు మందపాడులో కార్యక్రమం పూర్తవుతుందన్నారు.తెలుగుదేశం, బిజెపి, జనసేన కార్యకర్తలు, పార్టీల అనుబంధ విభాగాల నేతలు పాల్గొని ఈ రోడ్‌షోను విజయవంతం చెయ్యాలని కోరారు.





## ప్రజల ఆస్తిపై జగన్ కన్ను - గోపు సత్యనారాయణ

మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : నూతనంగా విడుదల చేసిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ప్రకారం ప్రజల ఆస్తిపై జగన్మోహన్ రెడ్డి కన్ను వేసారంటూ కృష్ణాజిల్లా తెలుగు రైతు అధ్యక్షులు గోపు సత్యనారాయణ అన్నారు. సోమవారం మచిలీపట్నం పార్లమెంటరీ కార్యాలయం నందు నిర్వహించిన విలేకరుల సమావేశంలో గోపు సత్యనారాయణ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి అధికారం వచ్చినప్పటి నుంచి రాష్ట్రంలో ఎటుచూసినా దాడులు అక్రమాలు మాత్రమే కనపడ్డాయి తప్ప ఎక్కడ అభివృద్ధి కనబడలేదని అన్నారు. ముఖ్యంగా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో వ్యవసాయం అస్తవ్యస్తంగా మారిందని పంట కొనుగోలు సమయంలో ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్ల రైతుల పూర్తిగా నష్టపోతున్నారని పేర్కొన్నారు. అదేవిధంగా నూతనంగా ప్రవేశపెట్టిన ల్యాండ్ టైటిల్ యాక్ట్ విధానం వలన రాష్ట్రంలోని ప్రజలకు ఒక గుదిబండ లాగా ఉందని అన్నారు. ఈ జీవో ప్రకారం ఒక భూమి యొక్క రిజిస్ట్రేషన్ ఒరిజినల్ డాక్యుమెంట్స్ ప్రభుత్వం వద్దనే ఉంచుకొని దాని యొక్క నకలు ఆ భూమి యజమానికి ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఇదేగాని జరిగితే రాష్ట్రంలోనే ప్రతి ఒక్కరూ నష్టపోతారని తెలియజేశారు. తన సొంత ఆస్తి పై యజమానికి హక్కు లేకుండా పోతుందని పేర్కొన్నారు. ఈ విధానం పూర్తిగా ప్రజల ఆస్తిపై ప్రభుత్వం గుప్పెట్లో ఉంటుందని తెలియజేశారు. ఈ జీవో వలన ఎక్కువగా రైతులు నష్టపోతున్నారని ఇప్పటికే తమ పాస్ పుస్తకాల మీద జగన్మోహన్ రెడ్డి ఫోటోలు వేసుకుని ప్రచారం చేస్తున్నారని అన్నారు. అందుకని రానున్న రోజుల్లో రైతు రాజులుగా బతకాలంటే ఈ టైటిలింగ్ యాక్ట్ ను రద్దు చేస్తానని హామీ ఇచ్చినటువంటి నారా చంద్రబాబు నాయుడు వెంట ఉండాలని ప్రతి ఒక్క రైతుని వేడుకొన్నారు. ఈ కార్యక్రమంలో రైతు జిల్లా




ఉపాధ్యక్షులు వేముల శివాజీ, జిల్లా కార్యనిర్వాహ కార్యదర్శి వీరంకి మునీశ్వర రావు, టౌన్ రైతు అధ్యక్షులు ఆళ్ల మాధవ్, టౌన్ కార్యదర్శి బడే రమణ, ఎర్రం శెట్టి నాని, గోపు నరేష్, సిహెచ్ నాగబాబు తదితర రైతు నాయకులు పాల్గొన్నారు.

## వైసీపీని తరిమేద్దాం టిడిపిని గెలిపిద్దాం..

### ఊపందుకున్న తెదేపా ప్రచారం

కంచికచర్ల ఏప్రిల్ 27 మేజర్ న్యూస్ సార్వత్రిక ఎన్నికలు మరొక 15 రోజులు జరగనున్నాయి ఈ నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ ప్రచారం బాగా ఊపందుకుంది ఎన్డీఏ బలపర్చిన కూటమి అభ్యర్థులైన తంగిరాల సౌమ్య కేసినేని శివనాథ్ లను గెలిపించాలని కోరుతూ కంచిక చర్ల మండల టిడిపి అధ్యక్షులు కోగంటి బాబు ఆధ్వర్యంలో ఒకటో వార్డు లో టిడిపి జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలతో కలిసి సోమవారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన రాష్ట్రాన్ని గంజాయి రాష్ట్రంగా మార్చిన ఘనత ఈ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి కె దక్కుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని అన్ని రంగాలలో నిర్వీర్యం చేశారని ఆరోపించారు. వైసిపిఐదేళ్ల పరిపాలనలో రాష్ట్ర ప్రజలకు మేలు జరగలేదని రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించిన ఈ ప్రభుత్వాన్ని తక్షణమే తరిమికొట్టేందుకు ప్రజ లంతా సమాయత్తం అవ్వాలన్నారు. అందుకు



మన రాష్ట్రాన్ని మనం కాపాడుకునేందుకు ప్రతి ఒక్క యువతతో పాటు ప్రజలంతా ముందుకు వచ్చి ఎన్డీఏ బలపరిచిన తెలుగుదేశం పార్టీ అభ్యర్థులైన తంగిరాల సౌమ్య కేసినేని శివనాథులను సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజార్టీ తోగెల్పించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వేమా కిషోర్, నన్నపనేని బాబు,గుర్రం రామకృష్ణ, టౌన్ పార్టీ అధ్యక్షులు వేమా వెంకట్రావు, నన్నపనేని సాంబశివరావు,గుత్త ఓంకార్,అల్లడి కోటేశ్వరరావు, షేక్ జానీ, బాజీ, జూలూరు విశ్వనాథం,కోపూరు ఫణి, బుద్ది నాని ,అంచ శ్రీనివాసరావు ,గ్రంధి దుర్గారావు,చలువది నాగేశ్వరరావు, పొన్నపూల శ్రీకాంత్, జనసేన నాయకులు తోట ఓంకార్ , కొట్టూరు దేవేంద్ర,కుసునూరు నరసింహారావు, జెర్రిపోతుల చంటి,నంబూరు దుర్గారావు,నల్ల నాగుల అరుణ, చెన్నుపాటి వేణుబాణ, వాత్ సుధాకర్, సైదులు ఇమ్రాన్ పరాల శ్రీనివాసరావు పఠాన్ బాజీ ఖాన్ శేషం ముత్తయ్య నాగవరపు వెంకటేశ్వరరావు నాగవరపు స్వామి బర్రె వాసు ఈనాటి ఎన్నికల ప్రచారంలో పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

### కొల్లు రవీంద్ర ఆధ్వర్యంలో

## శంకు శ్రీను టిడిపి లో చేరిక

మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : పేర్ని నాని ప్రధాన అనుచరుడు శంకు శ్రీను వందలాదిగా అనుచరులతో కొల్లు రవీంద్ర ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కొల్లు రవీంద్ర మాట్లాడుతూ ప్రజలను



పీక్కుతింటున్న వైసీపీ పాలనను అంతం చేసి, ప్రజా ప్రభుత్వాన్ని స్థాపిద్దాం అన్నారు. బందరు అభివృద్ధికి విరోధులుగా మారిన తండ్రీ కొడుకులకు మీ ఓటుతోనే బుద్ధి చెప్పండన్నారు. రాష్ట్ర పునర్నిర్మాణం జరగాలంటే కూటమి గెలవాలి అన్నారు. పదవులకోసం ఆశ పడే వ్యక్తిని కాదు అని, మన కోసం 15 రోజులు కష్ట పడండి మీ కోసం 5 ఏళ్ళు కష్టపడతాం అన్నారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా హృదయపూర్వకంగా ఆహ్వానిస్తున్నాను అని కొల్లు రవీంద్ర అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కొనకళ్ళ బుల్లయ్య, బూరగడ్డ వేదవ్యాస్, బిజెపి రాష్ట్ర నాయకులు పంతం గజేంద్ర,మోటమర్రి బాబా ప్రసాద్,వల్లభనేని అనుదీప్,గొర్రెపాటి గోపీచంద్, గోపు సత్యనారాయణ, ఇలియానా పాషా, పిప్పళ్ళ వెంకన్న గడ్డం రాజు, ముంతా రవీంద్ర, ముంతా సురేంద్ర, కర్రీ మహేష్,మరకని పరబ్రహ్మము, కొట్టా వెంకట్రావు, మదివాడా రాము, వాలిశెట్టి మల్లి, వాలిశెట్టి వినేష్ తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వ ఏర్పాటుతోనే అభివృద్ధి, సంక్షేమం

బాలసౌరి, బుద్ధప్రసాద్ విజయం కోరుతూ చల్లపల్లిలో ముమ్మర ప్రచారం

చల్లపల్లి, మేజర్ న్యూస్ ఏప్రిల్ 29 : అభివృద్ధి, సంక్షేమం తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని అవనిగడ్డ నియోజకవర్గ కూటమి అభ్యర్థి మండలి బుద్ధప్రసాద్ కుమార్తె శీలం కృష్ణప్రభ అన్నారు.



టీడీపీ, బీజేపీ బలపరిచిన జనసేన అభ్యర్థులు వల్లభనేని బాలసౌరి, మండలి బుద్ధప్రసాద్ల విజయం కోరుతూ చల్లపల్లిలో ఆ పార్టీ నేతలు సోమవారం ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. పడమరవీధిలోని బ్రహ్మంగారి దేవాలయంలో పూజలు నిర్వహించి ప్రచారం ప్రారంభించారు. దళితవాడ, బీసీ కాలనీల్లో ఇంటింటికీ వెళ్లి సూపర్సిక్స్ పథకాలను వివరిస్తూ రెండు ఓట్లను గాజు గ్లాసు గుర్తుకే వేయాలని విజ్ఞప్తి చేశారు. మండల పార్టీల అధ్యక్షులు మోర్ల రాంబాబు, చోడగం విమల్ కృష్ణ, పింది రేవతి, ఎంపీపీ కోట విజయ రాధిక, సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, ఉపసర్పంచ్ ముమ్మనేని నాని, ఎంపీటీసీ పైడిపాముల స్వప్న, ఆయా పార్టీల నేతలు వల్లభనేని బాలకోటేశ్వరరావు, సజ్జా చలపతిరావు, బొందలపాటి వీరబాబు, రావి చిట్టి, ఉస్మాన్ షరీఫ్, గాజుల తాతారావు, మోర్ల ప్రసాద్, బోలెం నాగమణి, షేక్ నబీఘోరీ, పసుపులేటి శ్రీను, వేముల హరికృష్ణ, బళ్లా వాసు, మోర్ల శివ, పోతుమర్తి నాగమణి, బందెల రాఘవులు తదితరులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## పాగోలు ప్రముకులు రామబ్రహ్మం కన్నుమూత

చల్లపల్లి, మేజర్ న్యూస్ ఏప్రిల్ 29 :విశ్రాంత బిల్ కలెక్టర్, పాగోలు గ్రామ ప్రముకులు కంఠంనేని రామబ్రహ్మం (75) గుండెపోటుతో సోమవారం ఉదయం స్వగృహంలో కన్నుమూశారు. ఆయనకు కుమారుడు, కుమార్తె



ఉన్నారు. పదవీవిరమణ చేసిన తర్వాత సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగ స్వాములై, స్వచ్ఛ చల్లపల్లికి, గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాల్లో తనవంతు సహకారం అందించారు. ప్రభుత్వం నుంచీ వచ్చే ఫించన న్ను. ప్రజా పయోగ కార్యక్రమాలకు ఖర్చుచేస్తూ తనదైన గుర్తింపుపొందారు. రామబ్రహ్మం మృతిపట్ల పలువురు ప్రముకులు, గ్రామ ప్రజానీకం, స్వచ్ఛ చల్లపల్లి కార్యకర్తలు సంతాపం తెలియచేసి భౌతికకాయాన్నిసందర్శించి నివాళులు అర్పించారు.

## టిడిపి కార్యకర్త వైసీపీలోకి చేరిక

మచిలీపట్నం, మేజర్న్యూస్ : 14వ డివిజన్ కు చెందిన టిడిపి కార్యకర్త వంక శ్రీనివాస్ ఈయన గత టిడిపి ప్రభుత్వంలో టౌన్ బీసీ సెల్ సంయుక్త కార్యదర్శిగా సేవలు అందించారు. కాగా శ్రీనివాస్ ను గత కొన్ని సంవత్సరాల నుంచి పార్టీ కార్యకలాపాలలో ప్రాధాన్యత ఇవ్వకపోవడంపై అసంతృప్తి చెంది



సోమవారం మచిలీపట్నం వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి పేర్ని కృష్ణా మూర్తి (కిట్టు) ఆధ్వర్యంలో వైసీపీలో చేరారు. ఈ సందర్భంగా పేర్ని కిట్టు వంక శ్రీనివాస్ ని పార్టీలోకి సాదరంగా ఆహ్వానించి వైసిపి కండువా కప్పారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక

కంచికచర్ల ఏప్రిల్ 29 మేజర్ న్యూస్ రంగారావు మాస్టారి విజ్ఞాన్ కాన్వెంట్ 2002 పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక స్థానిక ఓసి కళ్యాణ మండపంలో సోమవారం ఘనంగా జరిగింది. వివిధ హెూదాల్లో స్థిరపడిన అలనాటి విద్యార్థిని విద్యార్థులు రెండు దశాబ్దాల తర్వాత కలుసుకొని రోజంతా అత్యంత ఉల్లాసంగా ఉత్సాహంగా గడిపారు. ఒకరినొకరు ప్రస్తుతం ఏ హెూదాలో ఉన్నారో పరిచయం చేసుకుంటూ ఉద్వేగ భరిత క్షణాలు గడిపారు. అలనాటి మధుర స్మృతులు నెమరు చేసుకుంటూ, ప్రస్తుత జీవనంలో స్థిరపడిన అంశాల గురించి చర్చించుకుంటూ రోజంతా ఆనందోత్సాహాలతో కాలం గడిపారు. ఆనాడు గురువులు తమను తీర్చిదిద్దిన విధానాల గురించి, తామ పురోభివృద్ధికి గురువులు ఎంతగానో తోడ్పడ్డారన్న విషయాల గురించి నెమరు వేసుకున్నారు. 2022 బ్యాచ్ పూర్వ విద్యార్థుల



సదస్సుకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన విజ్ఞాన్ విద్యాసంస్థ అధినేత గంగిరెడ్డి రంగారావు మాట్లాడుతూ తమ మార్గదర్శకత్వంలో విద్యార్థులు నేడు ఉన్నత స్థితికి చేరుకోవటం తమకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. రెండు దశాబ్దాల తర్వాత కూడా తమ స్నేహ బంధాన్ని నిలుపుకుంటూ ఒకరినొకరు కలుసుకోవడం, స్నేహపూర్వక వాతావరణంలో తమ భావాలను వ్యక్తీకరించుకోవడం శుభ పరిణామం అన్నారు. ఉన్నత ఉద్యోగాలు చేపట్టిన ప్రతి ఒక్కరు సమాజం పట్ల కూడా గురుతర బాధ్యత వహించి, ఆపన్నులను ఆదుకోవాలని కోరారు. తమ బిడ్డలను సైతం ఉన్నత విద్యావంతులుగా, ఉన్నత వ్యక్తిత్వంతో తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు. చిన్ననాటి నుండే వాళ్లకి ఉన్నత విలువలు నేర్పాలన్నారు. ఈ సందర్భంగా అలనాటి విద్యార్థులందరికీ రంగారావు మాస్టర్ తో పాటు, ఎం. గోపాల్ మాస్టారు, పెన్నా భాస్కర్ మాస్టార్ లు ఆశీస్సులు అందజేశారు. ఈ సందర్భంగా తమ గురువులను 2024 బ్యాచ్ విద్యార్థిని విద్యార్థులు శాలువాలతో ఘనంగా సన్మానించి ఆశీస్సులు అందుకున్నారు.

### 10వ తరగతి టౌన్ ఫస్ట్ విజేతకు లంకి శెట్టి ఫ్రెండ్స్ సర్కిల్

# రూ.1,44,000 ఆర్థిక సహాయం అందజేత

మచిలీపట్నం, మేజర్న్యూస్ : ఇటీవల విడుదల చేసిన పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో మచిలీపట్నం టౌన్ ఫస్ట్ (591/600) సాధించిన చినముత్తేవి మృదుల కు సోమవారం లంకిశెట్టి ఫ్రెండ్ సర్కిల్ ద్వారా రూ.1,44,000 అందజేశారు. ప్రతిభకు పేదరికం అడ్డు కాకూడదని లక్ష్యంతో మెరిట్ మార్కులతో సాధించిన మృదుల తన ఆశయ సాధన కోసం విజయవాడలో కార్పొరేట్ కాలేజీలో చదవడానికి కావలసిన కాలేజీ ఫీజు హాస్టల్ ఫీజు పుస్తకాల కోసం లంకిశెట్టి ఫ్రెండ్స్ సర్కిల్ ద్వారా ఇచ్చిన పిలుపుకు స్పందించి 24 గంటలలో 1,44,000 దాతలు అందించారు. అమెరికా నుండి సాహితీ వంశీ దంపతులు 40 వేల రూపాయలు అందించారు. ఫ్రెండ్స్ సర్కిల్ కన్వీనర్ న్యాయవాది లంకిశెట్టి బాలాజీ మాట్లాడుతూ తమ ఫ్రెండ్స్ సర్కిల్ ద్వారా ఒక ప్రతిభగల విద్యార్థినిని ఉన్నతమైన చదువులకు చదివించే అవకాశం తమ కి కలిగినందుకు ఆనందంగా ఉందని అన్నారు. మృదుల అత్యధిక మార్క్స్ తో పాసై అందరికీ ఆదర్శప్రాయంగా నిలిచిందని అన్నారు. చదరంగం పోటీల్లో కూడా రాష్ట్రస్థాయిలో విజేతగా నిలిచిన మృదుల విద్యలో కూడా ప్రథమ స్థాయిలో రావటం ఆనందదాయకం అన్నారు. ప్రతి ఒక్కరు సాధ్యమైనంత వరకు విద్యార్థులకు సహాయ సహకారాలు అందించి వారి జీవితంలో స్థిరపడే విధంగా సహకరించవలసిన అవసరం ఉందని 15 వార్డ్. మాజీ కౌన్సిలర్ లంకిశెట్టి వనజఅన్నారు. నోబెల్ హై స్కూల్ విశ్రాంత ప్రధానోపాధ్యాయులు న్యాయవాది సాల్మన్ రాజు మాట్లాడుతూ మెరిట్ కలిగిన విద్యార్థికి లంకిశెట్టి ఫ్రెండ్ సర్కిల్ అందించిన ఆర్థిక సహాయం ఆదర్శప్రాయం అని అన్నారు. న్యాయవాది గరిమెళ్ళ ప్రభాకర్రావు మాట్లాడుతూ నేటి సమాజంలో ప్రభుత్వంతోపాటు స్వచ్ఛంద సంస్థలు కూడా ప్రతిభగల విద్యార్థులు ప్రోత్సహించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్లు వన్నెం రెడ్డి శ్రీనివాసరావు, అడపా మురళి



న్యాయవాదులు కమ్మిలి విజయకుమార్ జె. నాగారాజు వేణుగోపాల స్వామి దేవస్థానం చైర్మన్ గోళ్ళ సుబ్రమణ్యం, ఆకులమన్నాడు రంగనాయకులు, ఎల్ఐసి ప్రతినిధి సిహెచ్.ఎల్. డి కోటేశ్వరరావుమృదుల తల్లిత్రండులు రవికుమార్ లక్ష్మిఅనుపమ, చినముతేవి అదినారాయణ కూతని ఈశ్వర రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ ప్రభుత్వంలో బీసీలు ఎంతో ఇబ్బందులు పడ్డారు

తాడిగడప, ఏప్రిల్ 29, మేజర్ న్యూస్: మున్సిపాలిటీ యనమలకుదురు గ్రామం మార్కండేయ నగర్ కాలవకట్టపై డోర్ టు డోర్ వాటర్ వెరిఫికేషన్ మరియు బిసి డిక్లరేషన్ బాండులు పంపిణీ కార్యక్రమం లో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ తాడిగడప మున్సిపాలిటీ బిసి సెల్ అధ్యక్షులు శొంఠి శివరామ ప్రసాద్ మరియు బీసీ నాయకులు ఇంటింటా వెళ్లి గత ఐదు సంవత్సరాలగా ఈ వైసీపీ ప్రభుత్వంలో బీసీలు ఎంతో ఇబ్బందులు పడ్డారని బీసీలకు పది రూపాయలు ఇచ్చి ?100 వివిధ పనుల రూపంలో వెనక్కి తిరిగి తీసుకున్న ఘనత ఈ వైసిపి ప్రభుత్వం



మే అని ఐదు సంవత్సరాలలో ఏ ఒక్క బీసీకైనా ఏ ఒక్క కార్పొరేషన్ ద్వారా అయినా సబ్సిడీ రుణాల గాని సబ్సిడీ పనిముట్లు గాని ఇచ్చారా అని ప్రశ్నించారు 2014 నుండి 2019 మధ్యన తెలుగుదేశం గవర్నమెంట్ లో బీసీ లకు ఆదరణ పథకం కింద పనిముట్లు ను బీసీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలకు గాని ఇచ్చిన ఘనత తెలుగుదేశం పార్టీ దే నని ఏదన్న కార్మికులు అనుకోకుడ విధంగా యాక్సిడెంట్లుగా జరిగితే ఐదు లక్షల రూపాయలు చంద్రన్న భీమా 2 లక్షల రూపాయలు సహజ మరణనికి ఇచ్చిన ఘనత చంద్రబాబు గారికి దక్కిందని ఈ ప్రభుత్వం వచ్చిన ఎవరికి ఏ ఒక్కరికి కూడా ఒక రూపాయి కూడా ఇవ్వకుండా నిధులు విధులు లేని కార్పొరేషన్ లో పెట్టి బీసీలకు మేలు చేసే గొప్పలు చెప్పుకోవడం తప్ప బీసీలకు ఒరిగిందేమీ లేదని రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తుందని రాగానే ఆదరణ పథకం పునర్దించటం అలాగే చంద్రన్న బీమా 10 లక్షలతో పునరుద్ధరించి బీసీలకు లక్షన్నర కోట్ల రూపాయలతో బీసీలకే అ నిధులు వర్తించేలాగా ప్రాణాలిక రూపొందించడం అంతేకాకుండా బీసీలకు 50 సంవత్సరాలకే పెన్షన్ 4000 ఇచ్చే విధంగా 4000 రూపాయలు పెన్షన్ ఈనెల నుంచి ఇచ్చే విధంగా హామీ ఇచ్చారని డిక్లరేషన్ లో పొందుపరిచారని ప్రతి ఒక్కరు కూడా తెలుగుదేశం పార్టీ జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థులను గెలిపించాలని కోరారు పెనమలూరు నియోజకవర్గం లో ఎంపీగా ఎన్డీఏ అభ్యర్థి బాలసౌరి గారిని అలాగే పెనమలూరు నియోజకవర్గం ఎమ్మెల్యేగా అభ్యర్థిగా బోడే ప్రసాద్ గారిని అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు ఈ ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ నాయకులు ఆరేపల్లి దాసు తాడిశెట్టి వీరాస్వామి ముఖ్య రాజ చిరావూరి శేష రామాను యువరాజు తాడిశెట్టి ప్రసాద్ కొప్పునాతి రమేష్ వాటపల్లి లీలా ప్రసాద్ బలగం కొండ శేష బుంగ బాలస్వామి శ్రీనివాస్ సయ్యద్ సాహిన మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు జనసేన పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

# నవరత్నాలు నవ మోసాలు-ఎన్డీఏ కూటమి అభ్యర్థి తంగిరాల సౌమ్య

నందిగామ, ఏప్రిల్ 29, మేజర్ న్యూస్:జగన్ ప్రకటించిన వైసీపీ మేనిఫెస్టో అబద్ధాలపుట్ట అని ఎన్డీఏ కూటమి అభ్యర్థి తంగిరాల సౌమ్య అన్నారు. సోమవారం నాడు వీరులపాడు మండలం వి అన్నవరం, దొడ్డదేవరపాడు



గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా సౌమ్య మాట్లాడుతూ 99 శాతం అమలు చేశామంటూ ప్రజలను మోసగిస్తున్నాడు.మళ్లీ మోసపోతే జగన్ రాష్ట్రాన్ని, మొండితోక వసూల్ బ్రదర్స్ నందిగామను అమ్మేస్తారు.మళ్లీ మన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తుంది.మన కూటమి ప్రభుత్వం రాగానే పింఛన్ రూ.4 వేలు పెంచి ఏప్రిల్ నుంచే ఇస్తాం,రాజకీయ పిచ్చి కోసం గత నెలలో వృద్ధులను మండుటెండల్లో రోడ్లపైకి తీసుకొచ్చి 34 మంది వృద్ధులు చనిపోవడానికి కారణమయ్యారు.ఆడబిడ్డలకు నెలనెలా రూ.1,500 చొప్పున ఐదేళ్లలో రూ.95 వేలిస్తాంతల్లికి వందనం కింద బడిలో చదివే పిల్లలందరికీ రూ.15 వేల చొప్పున ఇస్తాం అన్నారు.ఇంట్లో నలుగురు పిల్లలు ఉంటే రూ.60 వేలు వస్తుందిదీపం పథకంలో మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తాంమహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ హెూదాలో ఉన్న టిడిపి బిజెపి, జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఎన్డీఏ కూటమితోనే రాష్ట్ర అభివృద్ధి

### -6,19వార్డుల్లోని 50మంది యువకులకు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానం

గుడివాడ, మేజర్ న్యూస్: ఎన్డీఏ కూటమితోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వెనిగండ్ల రాము పేర్కొన్నారు. 6, 19వార్డుల్లోని 50మంది యువకులకు కండువాలు కప్పి వెనిగండ్ల రాము సోమవారం పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ కుల, మత, వర్గాలకు అతీతంగా తమకు మద్దతిస్తున్న ప్రతి ఒక్కరికీ శిరస్సు వంచి ధన్యవాదాలు తెలియజేస్తున్నానని కూటమి అభ్యర్థి వెనిగండ్ల రాము పేర్కొన్నారు. టిడిపి కార్యాలయం ప్రజావేదికలో 19, 6వ వార్డులకు చెందిన 50మంది యువకులకు కండువాలు కప్పి రాము వారిని సోమవారం పార్టీలోకి ఆహ్వానించారు. పోలింగ్ కు ముందే గుడివాడలో ప్రజలు ఒక అభిప్రాయానికి వచ్చారన్నారు. ప్రజలందరూ ముక్తకంఠంతో టిడిపికి మద్దతుగా నిలవడం శుభ పరిణామమన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే సంక్షేమ పథకాలు అమలుతో పాటు అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు. గుడివాడలో అభివృద్ధి పూర్తిగా గంగలో కలిసిందన్నారు. రహదారులు అధ్వాన్నంగా తయారై ప్రమాదాల్లో అమాయకులు మృత్యువాత పడుతున్నా పాలకులకు స్పందన లేదన్నారు. అయిదేళ్ళపాటు పేకాటలు, కాసినోలు, మట్టిదోపిడీ, రియల్ ఎస్టేట్ మాఫియాలతో దోచుకోవడం, దాచుకోవడం తప్ప ప్రజలకోసం ఎమ్మెల్యే కొడాలి నాని చేసిందేమి లేదన్నారు. మన భవిష్యత్తు మనమే నిర్ణయించుకోవాలని మన అభివృద్ధిని మననే సాధించుకో వాలంటే ప్రజలందరూ చంద్రబాబుకు ముక్తకంఠంతో మద్దతివ్వాలన్నారు. ఎన్నికల అనంతరం కూడా ప్రజలతో మమేకమవుతూ ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని అమలుచేసే బాధ్యత తనదేనన్నారు. ప్రజలందరూ సైకిల్ గుర్తుపై ఓట్లువేసి గుడివాడ ఎమ్మెల్యే అభ్యర్థిగా తనని, బందరు పార్లమెంటుకు గాజుగ్లాసు గుర్తుకు ఓటు వేసి ఎంపిగా బాలశౌరిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రావి



వెంకటేశ్వరరావు, జనసేన ఇన్చార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, మున్సిపల్ మాజీ ఛైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, టిడిపి పట్టణాధ్యక్షులు దింట్యాల రాంబాబు, తదితరులతో కలసి టిడిపి నేతలు యువకులకు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలోకి చేరిన యువకులు మాట్లాడుతూ టిడిపి అభ్యర్ది వెనిగండ్ల, పార్లమెంట్ అభ్యర్థి వల్లభనేని బాలశౌరిల గెలుపుకు తమవంతు కృషిచేస్తామన్నారు.

# 58వ డివిజన్ పరిధిలో బొండా సిద్దార్ధ ప్రచారం

విజయవాడ సెంట్రల్, మేజర్ న్యూస్: సెంట్రల్ నియోజకవర్గ పరిధిలోని 58వ డివిజన్, కాలనీ నూకాలమ్మ గుడి వద్ద నుండి సెంట్రల్ నియోజకవర్గ ప్రజలకు ఉమన్న రావాలి సెంట్రల్ గెలవాలి అంటూ పాదయాత్రగా ప్రతి ఇంటికి తిరుగుతూ కరపత్రాల ద్వారా వివరించడం జరిగింది. ఈ



కార్యక్రమానికి ముఖ్య అతిథిగాబీ-తెలుగుదేశం పార్టీ యువనాయకులు బొండా సిద్దార్ధ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బొండా సిద్ధార్థ మాట్లాడుతూ దీనికి తోడు ఎప్పుడు కూడా గత ప్రభుత్వాలు ఏవి కనీవినీ ఎరుగని రీతిలో కరెంటు చార్జీలు, ఇంటి పన్ను ,నీటి పన్ను, అలాగే ఎప్పుడు కలలో కూడా ఊహించలేనటువంటి చెత్త మీద పన్నేసినటువంటి ఈ ప్రభుత్వం ప్రజలపై మరింత భారాన్ని మోపి పసి పిల్లలు తాగే పాల మీద లీటరుకు ?10 రూపాయలు పైనే పెంచారని,నిత్యావసర ధరలు పప్పు, ఉప్పు, సరుకులు అన్ని ఆకాశాన్ని అంటుతున్నాయి అని, తెలుగుదేశం ప్రభుత్వంలో ?500 రూపాయలు వచ్చే కరెంటు చార్జీలు ఈరోజున ?1500 వరకు వస్తుందని కూలి పనులు చేసుకునే వారు ఎలా కడతారని ప్రశ్నించారు. సైకో జగన్ రెడ్డి పాలనలో రాష్ట్రంలో అన్ని వర్గాల వారు తీవ్ర ఇబ్బందులకు గురికాబడ్డారు,బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో ఇంటింటికి తిరుగుతుంటే ప్రజలే చెబుతున్నారు బాబు గారి మానిఫెస్టోతో వారి జీవితాలపై వారికే ఒక భరోసా ఏర్పడిందని అని అన్నారు. జరగనున్న ఎలక్షన్లలో బొండా ఉమా గారిని అసెంబ్లీకి కేశినేని శివనాథ్ (చిన్ని) గారిని పార్లమెంటుకి పంపించాలని మీ అమూల్యమైన ఓటు సైకిల్ గుర్తుపై వేసి వారిని అఖండ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆళ్ల తారక రామారావు పిరియా సోమేశ్వరరావు పిరియా జగదాంబ గౌస్ శ్రీపాద యాదగిరి అమర్నాథ్ గౌడ్ జనసేన తెలుగుదేశం బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# చంద్రబాబు సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ మాటలు నమ్మారో సునామీనే..

### - కుదరవల్లి, పెదవిరివాడ, లక్ష్మీనరసింహపురం, ఇలపర్రు గ్రామాల్లో ఎంఎల్ఏ కొడాలి ప్రచారం

### - సామాజిక న్యాయానికి ప్రతిరూపం సీఎం జగన్ పాలన అంటూ కితాబు

గుడివాడ, మేజర్ న్యూస్: చంద్రబాబు సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ మాటలు నమ్మారో సునామీనేనని ఎమ్మెల్యే కొడాలి నాని పేర్కొన్నారు. గ్రామ గ్రామాన జననీరాజనాల మధ్య ఎమ్మెల్యే కొడాలి శ్రీ వెంకటేశ్వరరావు(నాని) సోమవారం నందివాడ మండలం కుదరవల్లి, విరివాడ, ఇలపర్రు, లక్ష్మీనరసింహపురం గ్రామాల్లో విస్తృతంగా పర్యటిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక న్యాయానికి అసలైన అర్ధం చెప్పేలా సియం జగన్మో హనరెడ్డి పాలన కొనసాగిందన్నారు. పేదింటి భవిష్యత్తు మరింత గొప్పగామూర్చడంతో పాటు అన్ని రంగాల్లో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపేందుకు ఈ ఎన్నికల్లోనూ మరోసారి జగన్ ను ఆశీర్వదించాలని నాని విజ్ఞప్తి చేశారు. 58నెలలు పాలించిన సియం జగన్ పేరు చెబితే ఎన్నో పథకాలు గుర్తొస్తాయని, 14 ఏళ్ళ సియంగా ఉన్న చంద్రబాబు పేరుచెబితే గుర్తొచ్చే పదకం ఒక్కటైనా ఉందాఅని ప్రశ్నించారు. పేదల భవిష్యత్తు మరింత గొప్పగా మార్చడంతో పాటు అన్ని రంగాల్లో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపేందుకు ఈ ఎన్నికల్లో మరోసారి. తమకు మద్దతివ్వాలని నాని పేర్కొన్నారు. ఈ ఎన్నికలు ఎంఎల్ఏలు, ఎంపిలను ఎన్నుకునే ఎన్నికలు కాదని వచ్చే అయిదేళ్ళలో రాష్ట్ర భవిష్యత్తు నిర్ణయించే ఎన్నికలన్నారు. 2014 ఎన్నికల్లో జనసేన, బిజేపిలతో జట్టుకట్టి దొంగ హామీలు ఇచ్చి ప్రజలను వంచించిన చంద్రబాబు ఇప్పుడు మళ్ళీ అదే కూటమి కట్టి సూపర్ 6, సూపర్ 7. సూపర్ 10 అంటూ నమ్మబలుకు తున్నారని విమర్శించారు. అదే కూటమి, అదే సంతకం, అదే మోసాలు హిస్టరీ రిపీట్ చేస్తున్నారంటూ మండిపడ్డారు. చంద్రబాబుకు ఓటేస్తే చంద్రముఖి మళ్ళి నిద్రలేస్తుందని, జూలకటక అంటూ రక్తం తాగేస్తుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నేతలు గొర్ల జయలక్ష్మీ, గొర్ల రమాదేవి, గోళ్ళ శంకరరావు, గుజ్జుల లాజర్, గొర్లస్వామి, గొంతు సింహాచలం, నున్న గణేష్, నున్న రామబ్రహ్మం, వర్ల వీరమ్మ, వర్ల శోభనాద్రి,



వంజరపు అప్పారావు, వంజరపు వెంకటేశ్వరరావు, నున్నసుబ్బా రావు, అంబటి కళ్యాణి, జలసూత్రం నాగలక్ష్మీ, తేల తిరుపతి, మాకిన సుబ్రహ్మణ్యేశ్వరరావు, జె. సురేష్, జె. దుర్గారావు, చిన్నం ఆశీర్వాదం, ఓలా నాగరాజు, చెన్న మణి, మద్దాల గాంధి, పచ్చిపాల జోజి, కొత్తూరి అప్పాజీ, కొత్తూరి ఇస్సాక్, సత్తుపల్లి రాము, గడపాటి ఇమ్మానియేలు, గూడపాటి పండు, గూడపాటి క్రాంతి, మద్దాల బాబు, గూడపాటి ఆనంద్, చింతపల్లి కుమార్, మార్కెట్ యార్డ్ మాజీ ఛైర్మన్ మొండ్రు వెంకటేశ్వరరావు, మాజీ వైస్ ఛైర్మన్, టి.నాగరాజు, పార్టీ నేతలు కందుల నాగరాజు, పామర్తి మురళీకృష్ణ, బేతపూడి నవరత్నరాజు, రాజుపాటి చంద్రశేఖర్ తదితర నేతలు పాల్గొన్నారు.

## ప్రతి అడుగు పెనమలూరు నియోజకవర్గం అభివృద్ధి వైపు జోగి రమేష్

కంకిపాడు, మేజర్ న్యూస్: మండలంలోని కోలవెన్ను గ్రామంలో ఎన్నికల ప్రచార పర్యటనలో భాగంగా ప్రతి ఒక్కరిని కలుసుకొని ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు వివరిస్తూ, గ్రామంలో ఉన్న ప్రతి సమస్యకు పరిష్కారం చూపే విధంగా చర్యలు తీసుకుంటామని జోగి రమేష్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## విజయవాడ పశ్చిమలో వైసీపీకి బిగ్ షాక్

### -భారీగా చేరిన మైనారిటీలు
### -బీజేపీలో చేరిన వైసీపీ క్యాడర్
### -వైసీపీకి దాడి జగన్ గుడ్ బై

విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో వైసీపీకి ఊహించిన షాక్ తగిలింది. వైసీపీలో కొన్నేళ్ళుగా కీలక బాధ్యతలు చూస్తున్న పశ్చిమ నియోజక వర్గం నాయకులు భారీ సంఖ్యలో బీజేపీలో చేరారు. భవానీ పురం బీజేపీ ఎన్నికల కార్యాలయంలో సోమవారం జరిగిన సభలో సుజనా చౌదరి సమక్షంలో వైసీపీ అధికార ప్రతినిధి దాడి జగన్ నేతృత్వంలో భారీ సంఖ్యలో కార్యకర్తలు, నాయకులు చేరారు. అంతేకాదు పెద్ద ఎత్తున మైనారిటీ మహిళలు కూడా బీజేపీలో చేరారు. కుల మతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలు బీజేపీలో చేరడం హర్షణీయమని సుజనా చౌదరి అన్నారు. ప్రజలకు సేవ చేయడం కోసమే రాజకీయాల్లోకి వచ్చానని, పశ్చిమ నియోజక వర్గాన్ని మోడల్ నియోజక వర్గం గా తీర్చిదిద్దుతానని సుజనా హామీ ఇచ్చారు. సుజనా చౌదరి పోటీ చేయడం ఇక్కడి ప్రజల అదృష్టమని, ఈ నియోజకవర్గానికి ఎందరో వచ్చి వెళ్ళారని, సుజనాలాంటి నేత రావడంతో ఈ నియోజకవర్గానికి మహర్దశ రాబోతోందని, అందుకే తాము మద్దతుగా నిలిచామని దాడి జగన్ చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ స్పీకర్ బూరగడ్డ వేదవ్యాస్, మాజీ మేయర్ కోనేరు శ్రీధర్, టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి ఎమ్మెస్ బేగ్, ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్, బీజేపీ సీనియర్ నేత పైలా సోమినాయుడు, సింహాచలం దేవస్థానం ధర్మకర్త దాడి దేవి, మైనారిటీ సెల్ నాయకులు షేక్ కరీముల్లా, బీసీ నాయకులు నడకుదుటి నాగరాజు, పాము ప్రసాద్, కాళ వెంకట దుర్గారావు, భోగవల్లి శ్రీధర్, సురేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వడగాలులకు గురికాకుండా ప్రజలు జాగ్రత్తలు పాటించాలి

మచిలీపట్నం, మేజర్న్యూస్ : జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సమావేశ మందిరం నందు సోమవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జి.గీతాబాయి అధ్యక్షతన జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పర్యవేక్షణ అధికారులతో నెలవారి నివేదికలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో డాక్టర్ జి.గీతాబాయి మాట్లాడుతూ ప్రస్తుతం వేసవి తీవ్రతను దృష్టిలో పెట్టుకొని ప్రజలు తగిన జాగ్రత్తలు పాటించాలని కోరారు. ముఖ్యంగా పనులను ఉదయం 10 గంటల లోపు ముగించుకొని ఇంటి వద్దనే ఉండవలెనని, అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే ఇంటి నుంచి బయటకు వెళితే టోపీలు, గొడుగులు, ముసుగులు ధరించవలసినదిగా కోరారు. నీరు, శీతల పానీయాలను ఎక్కువగా తీసుకోవాలని సూచించారు. వైద్యాధికారులు మరియు వైద్య సిబ్బంది ప్రజలకు వడదెబ్బ తగలకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించాలని ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉప కేంద్రాలు వద్ద తప్పనిసరిగా తగిన మేరకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను, మందులను నిల్వ ఉంచాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో తప్పనిసరిగా ఒక చల్లని గదిని ఏర్పాటు చేసుకొని వడదెబ్బ రోగులు కు అవసరమైనప్పుడు తక్షణ చికిత్సను అందించవలసినదిగా ఆదేశించారు. వేసవిలో జరిగే సప్లిమెంటరీ పరీక్ష కేంద్రాల వద్ద, పోలింగ్ ఎలక్షన్ బూతుల వద్ద కేటాయించిన సిబ్బంది కావలసిన మేరకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు, ఫస్ట్ ఎయిడ్ మందులతో అందుబాటులో ఉండవలసినదిగా ఆదేశించారు. టీబి ముక్తి భారత్ కార్యక్రమం లో భాగంగా అడల్ట్ బిసిజి టీకాలు ఈనెల 16-5-2024 నుండి ప్రారంభించడం జరుగుతుంది. కావున సర్వే ద్వారా కన్సెంట్ ఇచ్చిన వారి పేర్లను దగ్గర పెట్టుకొని వారిని సమయత్వం చేయవలసినదిగా ఆదేశించారు. ముఖ్యంగా పుట్టిన వెంటనే ఇచ్చే బీసీజీ టీకా వలన బిడ్డకు 15 సంవత్సరముల వరకు వ్యాధి నిరోధక శక్తి కలిగి ఉంటాడు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఏ. వెంకట్రావు, డిటిసి ఓ, డాక్టర్ ఏ. సీతాకుమారి డిఐఓ, బి రామారావు, డియంఓ డాక్టర్ విజయభారతి, ఎఫ్పిసి నోడల్ అధికారి, సిబ్బంది, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పర్యవేక్షణ అధికారులు పాల్గొన్నారు.

# ఫేక్ ప్రచారం అవినాష్ నైజం-కొమ్మారెడ్డి పట్టాభి రామ్

విజయవాడ తూర్పు , మేజర్ న్యూస్: దేవినేని అవినాష్ కు నిజం చెబితే తలముక్కలయ్యే శాపం ఉందని, అందువల్లే జన్మలో నిజాలు మాట్లాడడని, తప్పుడు వీడియోలతో ఫేక్ ప్రచారాలు చేయడం దేవినేని అవినాష్ నైజమని తెదేపా అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభి విమర్శించారు.సోమవారం అశోక్ నగర్ తూర్పు తెదేపా కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో కొమ్మారెడ్డి పట్టాభి దేవినేని అవినాష్ విడుదల చేసి ఫేక్ వీడియోను ప్రొజెక్టర్ పై ప్రదర్శించి అందులోని తప్పులను మీడియా వారికి వివరిస్తూ చూపించారు.అనంతరం గద్దె రామమోహన్ చేసిన అభివృద్ధిపై తయారు చేసిన వీడియోలను అంశాల వారీగా ప్రదర్శించారు. ఈ సమావేశంలో గద్దె అనురాధ, అమ్మిశెట్టి వాసు, పోతంశెట్టి నాగేశ్వరరావులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కొమ్మారెడ్డి పట్టాభి మాట్లాడుతూ అవినాష్ జీవితమంతా తప్పుడు ప్రచారాలు తప్ప నిజం మాట్లాడే దమ్ము అతనికి లేదన్నారు. గతంలో కూడా రిటైనింగ్ వాల్ తానే కట్టించానని అవినాష్ తప్పుడు ప్రచారాలు చేస్తే తాము ఒక వీడియో విడుదల చేసి, ప్రెస్ మీట్ పెట్టి ప్రజల్లో ఎండగట్టామని, దాంతో రిటైనింగ్ దాంతో ఇప్పుడు కొత్తగా అభివృద్ధి పేరుతో కొత్త నాటకాలకు తెరలేపారన్నారు. అవినాష్ చెబుతున్నట్లుగా తూర్పు నియోజకవర్గంలో 650 కోట్ల అభివృద్ధి చేయలేదని, 5 సం.ల వైకాపా పాలనలో తూర్పులో కేవలం రూ.173 కోట్లు మాత్రమే అభివృద్ధికి కేటాయించారని, అందులో రూ.98 కోట్ల 96 లక్షలకు మాత్రమే పనులు జరిగాయని, మిగిలిన పనులు జరుగుతున్నాయని జగన్ ప్రభుత్వంలో ఆర్.టి.ఐ యాక్ట్ చెప్పిందన్నారు. ఇటీవల అవినాష్ తూర్పులో అభివృద్ధి చేసినట్లు వీడియో ప్రదర్శించారని, ఆ వీడియోలో షూటింగ్ మొత్తం హైదరాబాద్ లో గంగోత్రి స్కూల్ ప్రాంతంలో చిత్రీకరించారని, తెలంగాణా ఆటో ఎక్కి విజయవాడ అభివృద్ధి అని చెప్పుకునే స్థితికి అవినాష్ దిగజారిపోయాడన్నారు. తూర్పు ప్రజలు అవినాష్ ను ఛీదరించుకుంటున్నారని దాంతో ప్రజల వద్దకు వెళ్ళి గుంజీలు తీస్తూ, మోకాళ్ళపై నిలబడి ప్రజల కాళ్ళమీదపడి వైకాపా నీ కాదు నన్ను చేసి ఓట్లేయండి అని ఎందుకు పడుతున్నావన్నారు. అవినాష్ కు హైదరాబాద్ అంటే ప్రేమని ఎల్.వి. ప్రసాద్ ఐ. ఇన్స్టిట్యూట్ ప్రక్కన అతని తండ్రికి జగన్ తండ్రి రాజేశేఖర్ రెడ్డి అక్రమంగా దోచిపెట్టిన కోట్ల విలువైన స్థలమే దానికి కారణమని, అందులో పెద్ద కమర్షియల్ కాంప్లెక్స్ కడుతున్నాడన్నారు. వైకాపా పాలనలో తూర్పు అభివృద్ధి జరగలేదని, కాని అవినాష్ ఆస్తులు మాత్రం అభివృద్ధి చెందాయని, 2019, 2024 ఎన్నికల అఫిడవిట్లను చూపించారు. కోవిడ్ సమయంలో గుణదల మురా ప్రభుత్వ హాస్పటల్లో ఆక్సిజన్ సిలెండర్లు, రెమిడీస్ వేర్ ఇంజెక్షన్లు అమ్ముకున్నారన్నారు. రెండు సంవత్సరాలు జీరో ఐటి రిటర్న్స్ వేసి అవినాష్ కు వైట్ రేషన్ కార్డు ఇవ్వవచ్చున్నారు. ఏ వ్యాపారం లేని



అవినాష్ కు ఆస్తులు పెరగడానికి కారణం గుణదల దొడ్డిలో సెటిల్మెంట్లలో రాయించుకున్న ఆస్తులే కారణమన్నారు. యలమంచిలి రవి కాంప్లెక్స్ వద్ద పుచ్చకాయల వ్యాపారి పాకను తగులపెట్టించా రన్నారు.గద్దె రామమోహన్ ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ఓవర్హెడ్ వాటర్ ట్యాంకులు నిర్మించి కొండ తూర్పు ప్రజల దాహార్తిని తీర్చారని, 6 చోట్ల కొత్త సబ్ స్టేషన్లు ఏర్పాటు చేయించి కరెంట్ కోతలు లేకుండా చేశారన్నారు. పేదలుండే కృష్ణలంకలో జూనియర్ కాలేజీ మంజూరు చేయించి భవనాలు నిర్మిస్తే, అవినాష్ యువతకు గంజాయి సప్లై చేసి వారి జీవితాలను నాశనం చేశారన్నారు. సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ గద్దె తీసుకువస్తే దాంట్లో పరికరాలు కూడా అమర్చలేని స్థితిలో వైకాపా ప్రభుత్వం ఉందన్నారు. టవర్జెన్ రోడ్, క్రీస్తురాజపురం రోడ్, ఫీడర్ రోడ్, మహానాడు రోడ్డ, బ్యాంక్ కాలనీ, భారతీనగర్, కామినేని నగర్ వంటి మెయిన్ల రోడ్లులతో పాటు తూర్పు నియోజకవర్గంలో ఎటువెళ్లిన గద్దె రామమోహన్ వేసిన రోడ్లు కనబడతాయని చెప్పారు.గద్దె అనురాధ మాట్లాడుతూ గద్దె రామమోహన్ చేసిన అభివృద్ధికి కళ్ళకు కట్టినట్లు చూపించామని, రూ.2357 కోట్లతో గద్దె రామమోహన్ అభివృద్ధి చేస్తే ఏమీ చేయలేదని అవినాష్ చెప్పటం సిగ్గుచేటన్నారు. ప్రజల అభివృద్ధి కోసం మంచి వ్యక్తులను ఎన్నుకోవాలని, నీతివంతమైన పాలన కోసం అందరూ ఆలోచించి ఓట్లు వేయాలన్నారు. వాస్తవాలను ప్రజలకు తెలియజేయాల్సి అవసరం మీడియాపై కూడా ఉందన్నారు.జనసేన నాయకులు అమ్మిశెట్టి వాసు మాట్లాడుతూ తూర్పు వైకాపా పాలనలో జరిగిన అభివృద్ధికి అవినాష్ చెప్పేదానికి చాలా తేడా ఉందని, తెదేపా పాలనలో గద్దె రామమోహన్ ఎంతో అభివృద్ధి చేశారని గతంలో అవినాషే చెప్పారని ఆ మాటలను మరిచావా? అని దేవినేని అవినాష్ ను అమ్మిశెట్టి వాసు ప్రశ్నించారు. అవినాష్ ప్రచారానికి వెళుతుంటే ప్రజలు గద్దె రామమోహన్కి తాము ఓట్లు వేసి గెలిపిస్తామని, గద్దెనే మాకు కావాలని చెబుతున్నారని దాంతో అవినాష్ తప్పుడు ప్రచారాలకు పూనుకుంటున్నారన్నారు.బి.జె.పి నాయకులు పోతంశెట్టి నాగేశ్వరరావు మాట్లాడుతూ వైకాపా పాలనలో జరిగిన అభివృద్ధి శూన్యమని, వైద్యఆరోగ్యానికి కేంద్రం నిధులు ఇస్తే వాటని నిర్వీర్యం చేశారన్నారు. మంగళగిరికి మోడి ఎయిమ్స్ హాస్పటల్ కట్టిస్తే అందులో రోగులకు మంచినీరు కూడా అందించలేని స్థితిలో జగన్ ఉన్నారన్నారు. గద్దె రామమోహన్ చేసిన అభివృద్ధికి అవినాష్ చెబుతున్న అభివృద్ధికి చాలా తేడా ఉందన్నారు. కూటమి అభ్యర్థి గద్దె రామమోహన్ మళ్ళీ గెలిపించి అభివృద్ధి చేసుకునేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు.జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో చేసిన అరాచకాలు, అవినీతి, హత్యా రాజకీయాలపై జగనాసుర రక్తచరిత్ర, అరాచకపాలన అంతం, కూటమి పంతం పేరుతో ఎన్డీఏ కూటమి రూపొందించిన చార్జిషీట్ బుక్లెట్ ను ఈ సందర్భంగా విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ముమ్మనేని ప్రసాద్, చెన్నుపాటి ఉషారాణి, చెన్నుపాటి గాంధీ, సిద్దెం నాగేంద్రరెడ్డి, హరి ప్రసాద్, సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

## రామలింగేశ్వర నగర్ లో ఇంటింటా ప్రచారం

విజయవాడ,కృష్ణలంక, మేజర్ న్యూస్: విజయవాడ తూర్పు నియోజక వర్గం లో ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి సహకారం తో అన్ని మౌలిక వసతులు కల్పించడం ద్వారా అభివృద్ధి ,సంక్షేమ పథకాలు అమలు కోసం కృషి చేసిన దేవినేని అవినాశ్ ను ఫ్యాన్ గుర్తు పై ఓటు వేసి భారీ మెజారిటీ తో



గెలిపించాలని డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గ,అవినాశ్ సోదరి క్రాంతి,కేశినేని నాని కూతురు హైమా, సోమవారం ఉదయం 15 వ డివిజన్ లో రఘు రోడ్,అయ్యప్ప రోడ్, చల్లారావు రోడ్, వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి గడప గడపకు తిరిగి ఎన్నికల ప్రచారం చేసుకొంటూ ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేయాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ ఆళ్ళ చల్లా రావు, గుమ్మడి విజయ కుమార్ ,ఆకుల బాలాజీ, వెంకట రెడ్డి, కాము,రాజు , చిన్న సత్యనారాయణ, కేలం చంటి, మరియు మహిళ కార్య కర్తలు డివిజన్ అధ్యక్షులు,ముఖ్య నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## తూర్పు అభివృద్ధి పై మాట్లాడే హక్కు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ కు లేదు

**-పదేళ్లు గా గద్దె రామ్మోహన్ తూర్పు ప్రజలను మోసం చేశారు.**

**-వైసిపి ప్రభుత్వం హయాం లో 4 వ డివిజన్ రూపు రేఖలు మార్చాం**

**-తూర్పు నియోజక వర్గం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దేవినేని అవినాష్**

విజయవాడ,కృష్ణలంక, మేజర్ న్యూస్: రాష్ట్రం లో ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి నాయకత్వం లో వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తరువాత గత ఐదు సంవత్సరాల గా తూర్పు నియోజక వర్గం లో ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి సహకారం తో చరిత్ర లో నిలిచిపోయే పనులు చేసి చూపించాం అని దేవినేని అవినాశ్ పేర్కొన్నారు. సోమవారం తూర్పు నియోజక వర్గం పరిధిలోని 4 వ డివిజన్ హరిజనవాడ, వెటర్నరీ కాలనీ,సెంట్రల్ ఎక్సైజ్ కాలనీ,వరలక్ష్మి నగర్ ప్రాంతాలలో ఇంటింటికి వెళ్లి ఎన్నికల ప్రచారం చేస్తు తమ అమూల్య మైన ఓటు ఫ్యాన్ గుర్తు పై వేసి భారీ మెజారిటీ తో గెలిపించాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా తూర్పు నియోజకవర్గం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దేవినేని అవినాష్ మాట్లాడుతూ 4 వ డివిజన్ లో పక్క ప్రణాళిక తో భూగర్భ మంచినీరు పైపు లైన్ లు,డ్రైనేజీ పైపు లైన్లు,ఏర్పాటు చేశాం.ప్రతి వీధి కి సి.సి,రోడ్లు వేయించం..కులాలకు మతాలకు అతీతంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేసి చూపించాం. అభివృద్ధి లేదు అనే తెలుగుదేశం పార్టీ నేతలు 4 వ వారి కళ్ళ చూస్తూ డివిజన్ లో పర్యటించాలి ఆయన కోరారు.నియోజక వర్గం లో పార్కులను డ్రైనేజీ, రోడ్లు పూర్తి చేసిన ఘనత జగన్ ప్రభుత్వానికే దక్కుతుంది .స్థానిక ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ మోసం చేశారు అని ప్రజలు అంటున్నారు అని వివరించారు. రు.14 కోట్ల తో అభివృద్ధి రూ.50 కోట్లతో సంక్షేమం ఒక్క 4 వ డివిజన్లోనే జరిగింది చెప్పారు.అభివృద్ధి పై మాట్లాడే నైతిక హక్కు టిడిపి



నేతలకు లేదుఅన్నారు.సోషల్ మీడియా వేదిక గా విష ప్రచారం చేయడమే టిడిపి లక్ష్యం అని కానీ వారికి తూర్పు నియోజక వర్గ ప్రజలు తగిన బుద్ది చెప్పాలని ఆయన విజ్ఞప్తి చేశారు.టీడీపీ హయాంలో వైసిపి కార్పొరేటర్ వున్న చోట అభివృద్ధి నిలిపివేసింది వాస్తవం కాదా అని ఆయన ప్రశ్నించారు. రానున్న ఎన్నికలలో వైఎస్ఆర్సీపీ నీ ఆశీర్వదించాలనిగత పది సంవత్సరాలుగా టీడీపీ ఎమ్మెల్యే గా గద్దె రామ్మోహన్ ఏమీ చేయని అసమర్ధుడు అని ఆరోపించారు.తమ అమూల్య మైన రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తు పై వేసి భారీ మెజారిటీ తో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జగన్ మాటలు నమ్మితే మహిళలు నష్టపోవడం ఖాయం



### శ్రీరాం శ్రీదేవి

జగ్గయ్యపేట, ఏప్రిల్ 29, మేజర్ న్యూస్: ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి మాటలు నమ్మితే మహిళలు మరోసారి నష్టపోవడం ఖాయమని, టీడీపీ,జనసేన,బిజెపి కూటమి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీరాం రాజగోపాల్ తాతయ్య సతీమణి శ్రీరాం శ్రీదేవి అమ్మాజీ అన్నారు. పట్టణంలోని 17వ వార్డు కాగితాల బజార్ చిన్న రామాలయం వీధి, మార్వాడి సందు సందు కూటమి మహిళలతో కలిసి శ్రీదేవి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు.వార్డులోని ప్రతి ఇంటింటికి తిరుగుతూ చంద్రబాబు నాయుడు ప్రకటించిన మేనిఫెస్టో సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ,రానున్న ఎన్నికల్లో నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీరాం రాజగోపాల్ తాతయ్యకి అలాగే విజయవాడ పార్లమెంట్ టిడిపి అభ్యర్థి కేశినేని చిన్ని లకు మీ ఓటు ను సైకిల్ గుర్తుకు వేసి మంచి మెజార్టీతో గెలిపించాలని ఆమె కోరారు. ప్రతిఒక్కరూ ఆలోచించి కూటమి అభ్యర్థుల్ని గెలిపించు కోవాలని అన్నారు,ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన అజెండాగా ముందుకెళ్తామని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### ఎన్నికల ప్రచారంలో

## దూసుకుపోతున్న గద్దె తనయులు

విజయవాడ తూర్పు , మేజర్ న్యూస్ : తెదేపా, జనసేన, బి.జె.పి పార్టీలు బలపరిచిన కూటమి అభ్యర్థులు గద్దె రామమోహన్, కేశినేని చిన్నిలను గెలిపించాలని కోరుతూ సోమవారం 11వ డివిజన్ పటమట రైతు బజార్ ఏరియాలో గద్దె రామమోహన్ తనయులు గద్దె రాజేష్, గద్దె హేమాన్స్ లు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. చిరు వ్యాపారులను కలిసి వారు



ఎదుర్కొంటున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం, అమరావతి రాజధానిగా కొనసాగేందుకు చంద్రబాబును ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. దానికి కోసం ప్రతి ఒక్కరూ కూడా రెండు ఓట్లు సైకిల్ గుర్తుపై వేసి గద్దె రామమోహన్, కేశినేని శివనాథను గెలిపించి రాష్ట్ర అభివృద్ధిలో, అమరావతి రాజధాని కొనసాగింపులో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ పార్టీ కోనేరు రాజేష్, పాశం సుజాత, పామర్తి కిషోర్, దేవరపల్లి ఆంజనేయులు, జాస్తి సురేష్, కంచర్ల రామారావు, పాలెపు దుర్గారావు, నాగలక్ష్మీ, కలగర మాలతి, వల్లభనేని సుగుణ, గద్దె జగదీష్, దాసరి రాఘవేంద్ర, వల్లూరు సాంబశివరావు, గోగినేని రంగారావు, అన్నాబత్తుల వసంత తదితరులు పాల్గొన్నారు.

## సమర్ధత కు పట్టం కట్టండి: విమలాబాను

జగ్గయ్యపేట,మే 13వ మేజర్ న్యూస్: తేదీన జరిగే ఎన్నికల్లో జగ్గయ్యపేట నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసిన ఎమ్మెల్యే అభ్యర్థి సామినేని



ఉదయభానుని ఫ్యాను గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ జగ్గయ్యపేట పట్టణంలోని 3వ వార్డు, వెంకటగిరి గుట్ట ప్రాంతంలో శాసనసభ్యులు సామినేని ఉదయభాను సతీమణి సామినేని విమల భాను,వారి సోదరీమణులు జయశ్రీ ,బేబీ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విమల భాను మాట్లాడుతూ ఉదయభాను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సహకారంతో జగ్గయ్యపేట నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందు ఉంచారని నియోజకవర్గ వ్యాప్తంగా రోడ్లు, డ్రైన్లు, అన్ని సౌకర్యాలు అందించారని, పట్టణంలో టీటీడీ కల్యాణ మండపం, టౌన్ హాలు, ప్రభుత్వ వైద్యశాల, హైవే బస్టాండ్ నిర్మాణం ఇలా పలు రకాల అభివృద్ధి పనులు నిర్వహించారన్నారు. నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలంటే మరోసారి ఉదయభాను గెలిపించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. రానున్న ఎన్నికల్లో ఎంపీగా కేసినేని నాని ని, ఎమ్మెల్యే అభ్యర్థిగా సామినేని ఉదయభాను ని గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ శ్రేణులు పాల్గొన్నారు.



# జగన్ పాలనలో తరలిపోతున్న ప్రజలు

### 15వ డివిజన్ ఎన్నికల ప్రచారంలో గద్దె రామమోహన్

విజయవాడ తూర్పు , మేజర్ న్యూస్ : జగన్మోహన్ రెడ్డి అసమర్థ, అరాచక పాలన వల్ల విజయవాడ నగరంలోని ఎంతో మంది ఇతర ప్రాంతాలకు తరలిపోతున్నారని, విజయవాడలో టూలెట్ బోర్డులు పెరిగిపోయాయని గద్దె రామమోహన్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గద్దె రామమోహన్



నేటి సాయంత్రం 15వ డివిజన్ రామలింగేశ్వరనగర్ రఘు రోడ్డులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గద్దె రామమోహన్ మాట్లాడుతూ విజయవాడలో 2019 నుంచి 2024 మధ్య ఉపాది లేక ఎంతో మంది వలస వెల్లిపోయారని, విజయవాడ నగరంలో సుమారు లక్ష గ్యాస్ కనెక్షలు క్యాన్సిల్ అయ్యాయని గ్యాస్ కంపెనీల వారు చెబుతున్నారన్నారు. జగన్కు పరిపాలన విధానం తెలియక రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని, వారంలో ఒక్క రోజు పనులు కోసం రోడ్లు మీద నిలబడి ఎదురు చూడాల్సిన పరిస్థితులు వచ్చాయన్నారు. ప్రజలకు ఉపాధి లేక కొనుగోలు చేసే శక్తి తగ్గిందని ఫలితంగా వ్యాపారస్తుల నుంచి బుట్టలో పళ్ళు అమ్ముకునే వారి వరకు కూడా వ్యాపారాలు లేక ఇబ్బందులు పడుతున్నా రన్నారు. ఒక ఆటో డ్రైవర్ వచ్చి మరొక్క సారి జగన్ వస్తే తాము ఆటోలు అమ్ముకుని ఇరత రాష్ట్రాలకు వెళ్ళి పనులు చేసుకుంటామని చెబుతున్నారన్నారు. మే 13న జరిగే ఎన్నిక రాష్ట్రంలోని అన్ని వర్గాల భవిష్యత్తుపై ఆధారపడి ఉందని, అమరావతిని నిలుపుకునేందుకు ప్రతి ఒక్కరూ కూడా ఆలోచన చేసి రెండు ఓట్లు కూడా సైకిల్ గుర్తుపై వేసి తనను ఎమ్మెల్యేగా, కేశినేని చిన్నిని ఎం.పిగా గెలిపించాలని కోరారు.



ఈ కార్యక్రమంలో బొప్పన భవకుమార్, పోతంశెట్టి నాగేశ్వరరావు, వెలగపూడి శంకరబాబు, చిప్పాడ నాగేశ్వరరావు, గాదిరెడ్డి అమ్ములు, ముమ్మనేని ప్రసాద్, పఠాన్ హయాత్భేన్, చిన్నం ఈశ్వరరావు, శింగంశెట్టి రమేష్, తోట లక్ష్మీప్రసన్న, నిమ్మల హేమా తదితరులు పాల్గొన్నారు.

# కొడాలి నానిని ఇంటికి పంపే బాధ్యత మీది.. గుడివాడ అభివృద్ధి బాధ్యత నాది

### గుడ్లవల్లేరు మండలంలో టిడిపి అభ్యర్థి వెనిగండ్ల రాము ఎన్నికల ప్రచారం

గుడివాడ, మేజర్ న్యూస్:అన్ని వర్గాల ప్రజలను దగా చేస్తున్న గుడివాడ ఎమ్మెల్యే కొడాలి నానిని ఇంటికి పంపే బాధ్యత మీరు తీసుకుంటే.. గుడివాడను అభివృద్ధి చేసే బాధ్యతను తాను తీసుకుంటానని టీడీపీ అభ్యర్థి వెనిగండ్ల రాము పేర్కొన్నారు. గుడ్లవల్లేరు మండలంలోని అంగలూరు,



చంద్రాల, విన్నకోట, శేరీదగ్గుమిల్లి, కూరాడ, శేరీకల్వపూడి గ్రామాల్లో వెనిగండ్ల రాము విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, జనసేన ఇన్చార్జ్ బూరగడ్డ శ్రీకాంత్ తో కలిసి ప్రచార రథంపై నుండి ప్రజానీకానికి అభివాదాలు చేస్తూ రాము ప్రచారం నిర్వహించారు. సైకిల్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా తనని, గ్లాస్ గుర్తుపై ఓటు వేసి ఎంపీగా వల్లభనేని బాలశౌరిని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. గ్రామ గ్రామాన మంగళహారతులు, పూలమాలలతో రామకు ప్రజానీకం ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వెనిగండ్ల రాము మాట్లాడుతూ కొడాలి నాని మాయమాటలు, గారడీ మాటలకు మళ్లీ మోసపోతే గుడివాడ పరిస్థితి దారుణంగా మారిపోతుందన్నారు. టీడీపీ కూటమిని గెలిపిస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుంది, భావితరాలకు భవిష్యత్తు ఉంటుందన్నారు. జగన్ నవరత్నాలు నవ మోసాలని, వైసీపీ మేనిఫెస్టో అబద్ధాలపుట్టగా రాము అభివర్ణించారు. మళ్లీ మోసపోతే రాష్ట్రాన్నే అమ్మేస్తారని ఈ విషయాన్ని గుర్తించి ఎన్డీఏ కూటమిని గెలిపించాలన్నారు. మన పార్టీ అధికారంలోకి రాగానే పింఛన్ 4 వేలు ఇస్తామని చంద్రబాబు ప్రకటించారన్నారు. ఈ ఎన్నికల ప్రచారంలో మండల టిడిపి అధ్యక్షుడు కొసరాజు బాపయ్య చౌదరి, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ శాయన పుష్పవతి,



అంగలూరు, చంద్రాల, విన్నకోట, శేరీదగ్గుమిల్లి, కూరాడ, శేరీకల్వపూడి గ్రామాల టిడిపి కమిటీ సభ్యులు, పార్టీ నాయకులు, గుడివాడ నియోజకవర్గ కూటమి పార్టీల నాయకులు, తెలుగు మహిళ, తెలుగు యువత, టిఎన్ఎస్ఎఫ్, ఐ.టీడీపీ, టీడీపీ జనసేన అనుబంధ విభాగాల నేతలు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.



# కూటమి విజయం తథ్యం-జిల్లా పరిషత్ మాజీ ఛైర్పర్సన్ గద్దె అనురాధ

విజయవాడ తూర్పు, మేజర్‌న్యూస్ : రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో కూటమి విజయం తథ్యం అని, తిరిగి చంద్రబాబు ముఖ్యమంత్రి అవ్వటం ఖాయం అని జిల్లాపరిషత్ మాజీ ఛైర్పర్సన్ గద్దె అనురాధ తెలిపారు.సోమవారం 2వ



డివిజన్ కుమ్మరి బజారు, పాండురంగ స్వామి గుడి ఏరియాలలో తెదేపా, జనసేన, బి.జె.పి బలపరిచిన కూటమి అభ్యర్థులు గద్దె రామమోహన్, కేశినేని చిన్నిలను గెలిపించాలని కోరుతూ గద్దె అనురాధ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్ళి అప్యాయంగా పలుకరిస్తూ చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాక అందించే పథకాలను వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేసి ఓట్లు అభ్యర్ధించారు.ఈ సందర్భంగా గద్దె అనురాధ మాట్లాడుతూ రానున్న ఎన్నికలలో మనం అందరం చంద్రబాబుకు అండగా ఉంటే రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకువెళు తుందన్నారు. వైకాపా వారు ఓటమి ఖాయమని భావించి రకరకాల కుట్రలకు తెరలేపుతున్నారని, వారి కుట్రలను ప్రజలు తిప్పికొట్టి కూటమి అభ్యర్థులను గెలిపించాలన్నారు. ఎస్సీ ఎస్టీ, బిసి, మైనారిటీ అనే తేడా లేకుండా అందరికి అన్ని విధాలుగా ఉపయోగపడే అనేక సంక్షేమ పథకాలు అందించిన ఘనత కేవలం తెలుగుదేశం పార్టీకే దక్కుతుందన్నారు. 2014 నుంచి 2019 వరకు రాష్ట్రం అభివృద్ధి కోసం చంద్రబాబు పడిన కష్టాన్ని, ఒక్క చాన్స్ పేరుతో వచ్చిన జగన్ దుర్వినియోగం చేశారన్నారు. ఎంతో మందికి సొంత నిధులతో ఉపాధి, వైద్యం, విద్యకు సహాయం చూస్తూ సేవకు ప్రతిరూపంగా గద్దె రామమోహన్ ఉన్నారన్నారు. పేదల ఆకలి తీర్చేందుకు సొంత డబ్బులతో అన్నా క్యాంటీన్లు నడిపి ఎంతమంది వస్తే అంతమంది కడుపునింపిన వ్యక్తి కేశినేని చిన్ని అన్నారు. రాబోయే ఎన్నికల్లో రెండు ఓట్లు సైకిల్ గుర్తుపై వేసి అఖండ మెజారిటీతో ఎమ్మెల్యేగా గద్దె రామమోహన్, ఎం.పిగా కేశినేని చిన్నిలను గెలిపించాలని కోరారు. తప్పనిసరిగా ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఓటు అనే ఆయుధంతో వైకాపాను రాష్ట్రం నుంచి తరిమికొట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ పార్టీ అధ్యక్షులు దాసరి గాబ్రియేలు, సుగసాని కృష్ణప్రసాద్, కోయ శ్రీమన్నారాయణ, నాగుల్ మీరా, మంతెన దుర్గా ప్రసాద్, యలమంచిలి రాజా, ఎలిశల సురేష్ బాబు, రత్న శ్రీ, గుత్తికొండ కృష్ణమోహన్, బండి కోమలి పాల్గొన్నారు.

# కులమతాలకు అతీతంగా జగన్ ను ఓడించి అమరావతిని కాపాడుకోవాలి

**-టిడిపి ఎంపి అభ్యర్థి కేశినేని శివనాథ్ (చిన్ని)**

**-ఆంధ్రప్రదేశ్ లారీ అసోసియేషన్ సభ్యులతో ఆత్మీయ సమావేశం**

**-ముఖ్యఅతిథులుగా పాల్గొన్న కేశినేని శివనాథ్, గద్దె రామ్మోమన్**

విజయవాడ,మేజర్‌న్యూస్: కుల,మతాలకు అతీతంగా, రాజకీయాలకి అతీతంగా, రాగ ద్వేషాలకు అతీతంగా రాజధాని అమరావతి నిర్మాణంతో పాటు విజయవాడ నగరాభివృద్ధి జరగాలంటే ఎన్డీయే కూటమి గెలవాలి.ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడుని అసెంబ్లీకి పంపించాలని బిజెపి, జనసేన బలపరిచిన టిడిపి ఎంపి అభ్యర్థి కేశినేని శివనాథ్ అన్నారు. తూర్పు నియోజకవర్గం బెంజిసర్కిల్ సెంటర్ నందు కృష్ణా డిస్ట్రిక్ లారీ ఓనర్స్ అసోసియేషన్ హాల్ లో సోమవారం ది కృష్ణా డిస్ట్రిక్ట్ లారీ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులతో ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిధిగా కేశినేని శివనాథ్, తూర్పు నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గద్దె రామ్మోహన్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సమావేశానికి హాజరైన కేశినేని శివనాథ్ ను అసోసియేషన్ సభ్యులు ఘనంగా సత్కారించారు. ఈ సందర్భంగా కేశినేని శివనాథ్ మాట్లాడుతూ విజయవాడ వాణిజ్య నగరం కానీ ఇక్కడ ఇండస్ట్రీలు లేవు. ఈ వాణిజ్య నగరం అభివృద్ధి చెందాలంటే అమరావతి రాజధాని గా రావాలన్నారు. అప్పుడు పరిశ్రమలు రావటంతోపాటు ఎంతో మంది ఇక్కడి వస్తారని తెలిపారు. ఈ నగరంలో మూడు వ్యాపారాలు మాత్రమే వున్నాయి. ఒకటి ఆటో మొబైల్ ఇండస్ట్రీ, రెండోది నిర్మాణ రంగం, మూడోది వాణిజ్య వ్యాపారం. ఈ మూడు ఒకదానికొకటి సంబంధం వున్న వ్యాపారాలు. ఏ ఒక్కరి వ్యాపారం సరిగ్గా



లేకపోయిన మిగిలిన వారి వ్యాపారాలు కూడా నడవని పరిస్థితి వుంటుందని తెలియజేశారు. లారీ అసోసియేషన్ సభ్యులు చంద్రబాబు ముఖ్యమంత్రి వున్న సమయంలో ఎంతో గౌరవంగా చూసేవారు. మీరు ఎప్పుడు కలవాలనుకుంటే అప్పుడే కలిసేందుకు అవకాశం వుండేది. ఈ ఐదేళ్లలో జగన్ ఒకసారైన మీ సమస్యలు వినేందుకు అవకాశం ఇచ్చాడని ప్రశ్నించారు. చంద్రబాబు వ్యక్తిత్వాన్ని, జగన్ వ్యక్తిత్వాన్ని పోల్చి చూసుకుంటే మీకే ఎవరో సమర్థుల్లో, ఎవరి సామర్థ్యం ఏంటో తెలుస్తుందన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో డీజల్, ట్యాక్స్ రేట్లు తక్కువ గా వుంటే ఆ ధరలు ఇక్కడ అమలు చేస్తామని,ఇప్పటికే ఈ విషయంపై నారా లోకేష్ హామీ ఇచ్చినట్లు చెప్పారు. ఏడాది ఆటోనగర్ లో ఐదు వేల వాహనాలు అమ్మకాలు జరుగుతున్నాయి. టాటా కంపెనీ, అశోక్ ల్యాండ్ కంపెనీ వాళ్లు ఐదు పైసల సాయం చేయటం లేదు. వారితో మాట్లాడి సి.ఎస్.ఆర్ యాక్టివిటీ కింద నైపుణ్యం పెంచే విధంగా సిల్క్ డెవలప్మెంట్ సెంటర్లు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ రాష్ట్ర విడిపోయిన సమయంలో విజయవాడ ప్రాంతంలో రాజధాని ప్రకటిస్తారని ఎవరు అనుకోలేదన్నారు. ఇక్కడ ఎయిర్ పోర్ట్ వుంది. రైల్వే జంక్షన్ వుంది, కృష్ణ నది వుంది,నీటి సమస్య వుండదు. అన్ని ప్రాంతాలకు విజయవాడ సమదూరంలో వుంది. అందుకే ఈ అమరావతి రాజధాన్ని విజయవాడ ప్రాంతానికి దగ్గరగా ప్రకటించారు.అయితే జగన్ అమరావతి రాజధాన్ని అడ్డుకుని తన స్వలాభం కోసం మూడు రాజధానులంటున్నాడు. మన బిడ్డల భవిష్యత్తు బాగుండాలంటే రాష్ట్రంలో రాజధాని ఒకటే వుండాలి.కాబట్టి అమరావతి రాజధాని గా కొనసాగాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలి. అందుకోసం ప్రతి ఒక్కరు ఎన్డీయే కూటమిని గెలిపించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ది కృష్ణా డిస్ట్రిక్ట్ లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు నాగుమోతు రాజా, ప్రధాన కార్యదర్శి అర్లాడ వీర వెంకట సత్యనారాయణ, ఆంధ్రప్రదేశ్ లారీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వై.వి.ఈశ్వరరావు. కె.వి.రామారావు, తెలుగుదేశం సీనియర్ నాయకులు బొప్పన భవకుమార్ లతో పాటు అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## యార్లగడ్డను గెలిపిద్దాం గన్నవరంను రక్షిద్దాం

హనుమాన్ జంక్షన్, ఏప్రిల్ 29, మేజర్ న్యూస్ : యార్లగడ్డను గెలిపిద్దాం గన్నవరంను రక్షిద్దాం అంటూ టీడీపీ శ్రేణులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బాపులపాడు మండలం రంగయ్యఅప్పారావుపేట గ్రామంలో సోమవారం సాయంత్రం టిడిపి నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పొట్లూరి ప్రసాద్ ఆధ్వర్యంలో టిడిపి నాయకులు ఇంటింటికి తిరుగుతూ టిడిపి ప్రభుత్వ ఆవశ్యకతను ప్రజలకు వివరించారు. తెలుగుదేశం పార్టీ ఎన్నికల మేనిఫెస్టోను గన్నవరం నియోజకవర్గ అభివృద్ధికి వెంకట్రావ్ ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలను పంచిపెట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గన్నవరం నియోజకవర్గంలో అభివృద్ధి వెంకట్రావు వల్లే సాధ్యమవుతుందని, గన్నవరంలో పరిశ్రమలు పెట్టాలన్న ఐటీ పరిశ్రమ విస్తరించాలన్న యార్లగడ్డ వెంకట్రావు ఎమ్మెల్యే కావాలన్నారు. కరోనా సమయంలో ఎంతమంది పేద రోగులకు వైద్యశాలల్లో బెడ్లు ఇప్పించటంతోపాటు ఉచితంగా వైద్య సేవలు అందించారని కొనియాడారు. రానున్న ఎన్నికల్లో గన్నవరం నియోజకవర్గ టిడిపి అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు సైకిల్ గుర్తుపైన, మచిలీపట్నం పార్లమెంట్ అభ్యర్థి బాల సౌరకి గాజు గ్లాస్ గుర్తుపైన ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మున్నంగి శేషగిరిరావు, జాస్తి భూపతి రావు, చింతల అప్పారావు, దన్నే దుర్గారావు, దన్నే గాంధీ కానూరి వేణుగోపాలరావు,యార్లగడ్డ వెంకటేశ్వరరావు, తుమ్మల రాము, చలసాని శ్రీనివాస్ రావు, లింగం శ్రీధర్, గరికపాటి ఉమా, మున్నంగి శ్రీనివాసరావు, దోనె అశోక్, పరుచూరి రామకృష్ణ, దోనె ఆనంద్, నర్రా విజయభాస్కరరావు, పొట్లూరి సీతారాం ప్రసాద్, పొట్లూరి రాము, నర్రా శేషువర్ధన్ రావు,బోయపాటి వేణు,సిరివరపు సుబ్రహ్మణ్యం, తుమ్మల బాబురావు, ఆలూరి బాబు, చీకటి రామకృష్ణ, చిన్న బోయిన బీరయ్య, దోప్పలపూడి వెంకటేశ్వరరావు కలిదిండి పద్మనాభ రాజు,తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీకి ఓటేస్తే విధ్వంసమే..

**-అమరావతి నిర్మాణం చంద్రబాబు తోనే సాధ్యం**

**-టిడిపి ఎంపి అభ్యర్థి కేశినేని శివనాథ్ (చిన్ని)**

**-38వ డివిజన్ లో ఇంటింటికి ఎన్నికల ప్రచారం**

**-ప్రచారంలో పాల్గొన్న కేశినేని శివనాథ్, సుజనా చౌదరి**

విజయవాడ, మేజర్ న్యూస్ : జగన్ కి తెలిసింది ఒక్కటే,జనాలను మోసం చేయటం. గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు 99 శాతం అమలు చేసినట్లు అబద్ధపు ప్రచారం చేసుకుంటున్నాడు. పది శాతం హామీలు కూడా నెరవేర్చలేదు. నిరుద్యోగులకి ఉద్యోగాలు లేవు..ఈ ఐదేళ్లలో ఒకసారి కూడా జాబ్ క్యాలెండర్ రిలీజ్ చేయలేదు. కేంద్రం మెడలు వంచి ప్రత్యేకహోదా సాధిస్తా అన్నాడు..సాధించలేదు. రాష్ట్రానికి ఒక పరిశ్రమతో పెట్టుబడులు పెట్టించలేకపోయాడు. జగన్ ఈ ఐదేళ్లలో రాష్ట్రానికి చేసింది గుండు సున్నా అని బిజెపి జనసేన బలపరిచిన టిడిపి విజయవాడ పార్లమెంట్ అభ్యర్థి కేశినేని శివనాథ్ అన్నారు. టిడిపి, జనసేన బలపరిచిన బిజెపి పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి సుజనా చౌదరితో కలిసి పశ్చిమ



నియోజకవర్గంలో 38 డివిజన్ విద్యాధర పురం నాలుగు స్తంభాల సెంటర్ లో ఇంటింటికి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి టిడిపి సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలు పంపిణి చేస్తూ చంద్రబాబు అధికారంలోకి రాగానే అందజేయబోయే పథకాలు వివరించారు. ఈ సందర్బంగా కేశినేని శివనాథ్ మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు నెరవేర్చకుండానే జగన్ ఇంకో మ్యానిఫెస్టో విడుదల చేశాడని ఎద్దేవా చేశారు..వైసిపి విడుదల చేసిన మేనిఫెస్టో లో ఏమి లేదని, కేవలం అబద్ధపు హామీలు మాత్రమే వున్నాయన్నారు. పాత మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు నిలబెట్టుకోకుండా కొత్త మేనిఫెస్టో ఎందుకని ప్రశ్నించారు.చంద్రబాబు అధికారంలోకి రాగానే అమరావతి రాజధాని నిర్మాణం మొదలుపెడతారని తెలియజేశారు. సుజనా చౌదరి మాట్లాడుతూ వైసిపి నాయకులు పశ్చిమ నియోజవర్గాన్ని అభివృద్ధికి దూరంగా వుంచారని మండిపడ్డారు. ఈ నియోజకవర్గాన్ని పర్యాటక, ఆధ్యాత్మికంగా అభివృద్ధి చేస్తానన్నారు. అందరికీ విద్య, వైద్యం అందుబాటులోకి తెస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఎమ్.ఎస్. బేగ్, బిజెపి ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్, డివిజన్ ప్రెసిడెంట్ పితాని పద్మ, సెక్రటరీ ఈశ్వర్, పశ్చిమ తెలుగుయువత అధ్యక్షుడు ఆర్.మాధవ, జనసేన పార్టీ వెస్ట్ యూత్ ప్రెసిడెంట్ ఎన్.కార్తీక్ చంద్ర, జనసేన పార్టీ 38వ డివిజన్ పార్టీ అధ్యక్షుడు తమ్మిన లీలా కృష్ణ, 52వ డివిజన్ కార్పొరేటర్ ఉమ్మడి వెంకటేశ్వర్లు (చంటి) లతో పాటు టిడిపి, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అభివృద్ధి విషయంలో చంద్రబాబుకి వారసులం

**ఘన స్వాగతం పలికిన గ్రామస్తులు**

విజయవాడ, మేజర్ న్యూస్ : తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో 80% చింతలపూడి ఎత్తిపోతల పథకం ప్రాజెక్టు పనులు పూర్తి చేస్తే ,, ఈ ఐదేళ్లలో మిగిలిన 20 శాతం పనులు కూడా పూర్తి చేయలేని దద్దమ్మ ప్రభుత్వం జగన్ ప్రభుత్వం అని బిజెపి జనసేన బలపరిచిన టిడిపి విజయవాడ ఎంపీ అభ్యర్థి కేశినేని శివనాద్ మండిపడ్డారు. నందిగామ నియోజకవర్గం వీరులపాడు మండలం జయంతి గ్రామంలో ఎన్నికల ప్రచార ర్యాలీలో నందిగామ నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి తంగిరాల సౌమ్యతో కలిసి పాల్గొన్నారు. జయంతి గ్రామ ప్రజలు బ్రహ్మరథం పట్టారు. భారీ ర్యాలీతో ప్రచారం సాగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు చిదిరాల కృష్ణారెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు చల్లా శ్రీనివాస్, గువ్వ సత్యనారాయణ, నరాల వెంకటరెడ్డి లతో పాటు బిజెపి జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# గన్నవరంలో ఉప్పెనలా సాగుతున్న యార్లగడ్డ ఎన్నికల ప్రచారం

**-గౌరవ శాసనసభను కౌరవసభగా మార్చిన వైసీపీ నాయకులు**

**-ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ శాసనమండలి ప్రతిపక్ష నేత, మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు**

హనుమాన్ జంక్షన్, ఏప్రిల్ 29, మేజర్ న్యూస్ : సార్వత్రిక ఎన్నికలు దగ్గర పడుతున్న తరుణంలో గన్నవరం నియోజకవర్గం జనసేన, బిజెపి బలపరచిన తెలుగుదేశం పార్టీ అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు ఎన్నికల ప్రచారంలో వేగం పెంచి ఉప్పెనలా సాగిస్తున్నారు. సోమవారం సాయంత్రం ఆయన వీరవల్లి, రంగన్నగూడెం, మల్లవల్లి గ్రామాల్లో స్థానిక నాయకులతో కలిసి పండుగ వాతావరణం మధ్య విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామంలోని ఇంటింటికి సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. సోమవారం సాయంత్రం ఎన్నికల ప్రచారం బాపులపాడు మండలం వీరవల్లి గ్రామంలో సాగుతున్న సమయంలో తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ శాసనమండలి ప్రతిపక్ష నేత మరియు మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా యనమల రామకృష్ణుడు మాట్లాడుతూ యార్లగడ్డ వెంకట్రావు బాగా చదువుకున్న వ్యక్తి అని, అమెరికాలో వ్యాపార రంగంలో రాణిస్తూ స్వంత ప్రజలకు మంచి చేయాలనే ఉద్దేశ్యంతో రాజకీయాల్లోకి వచ్చారని, తనకు ఆయన సుపరిచితులని అన్నారు. స్వార్థం లేని వ్యక్తి యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. అలాగే తెలుగుదేశం, బిజెపి బలపరచిన జనసేన పార్టీ అభ్యర్థి వల్లభనేని బాలశౌరి కూడా మంచి వ్యక్తిత్వం కలిగిన వారని అన్నారు. కేంద్రం నుండి నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేయగల సమర్థుడని అన్నారు. గన్నవరం నియోజకవర్గ ప్రజలు ఆలోచించి ఓటు హక్కును వినియోగించుకోవాలని, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుంటే రాష్ట్రాన్ని రక్షించుకున్నట్లేనని అన్నారు. వైసీపీ పాలనలో శాసనసభ జరగకుండా గౌరవ సభను కౌరవ సభగా మార్చారని ప్రజలందరూ ఆలోచించి తమ మొదటి ఓటును గాజుగ్లాసు గుర్తుకు వేసి మచిలీపట్నం పార్లమెంటు అభ్యర్థియైన వల్లభనేని బాలశౌరిని, రెండవ ఓటు సైకిల్ గుర్తుకు వేసి యార్లగడ్డ వెంకట్రావును అత్యధిక మేజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం రంగన్నగూడెం చేరుకున్న



యనమల రామకృష్ణుడు, యార్లగడ్డ వెంకట్రావు, వల్లభనేని బాలశౌరి లకు రాష్ట్ర సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాల కృష్ణ మరియు గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ట్రాక్టర్లతో ఎదురేగి ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ తాను కెడిసిసి బ్యాంకు ఛైర్మన్ గా ఉన్నప్పుడు రంగన్నగూడెం గ్రామానికి నిధులు కేటాయించానని, కానీ తన మీద అక్రమంగా ఎస్సీ, ఎస్టీ కేసు బనాయించారని ప్రజలందరూ ఆలోచించాలని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి జరగాలంటే నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావాల్సిన తక్షణ అవసరం నెలకొందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, బిజెపి బలపరచిన జనసేన పార్టీ మచిలీపట్నం పార్లమెంట్ అభ్యర్థి వల్లభనేని బాలశౌరి పాల్గొన్నారు. మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున హాజరయ్యారు. తెలుగుదేశం, బిజెపి బలపరచిన జనసేన పార్టీ బందరు పార్లమెంట్ అభ్యర్థి వల్లభనేని బాలశౌరి మాట్లాడుతూ బందరు పోర్ట్ అభివృద్ధికి కేంద్రం నుండి నిధులు తెచ్చి పనులు ప్రారంభించినట్లు తెలిపారు. పోర్టులవల్లే మద్రాస్, వైజాగ్ లు అభివృద్ధి చెందాయని పోర్టులద్వారా నిరుద్యోగ సమస్య పరిష్కారం అవుతుందన్నారు. బందరు పార్లమెంట్ పరిధిలోని నియోజకవర్గాల్లో అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు. గన్నవరం నియోజకవర్గంలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని వారి దృష్టికి రాగా తక్షణమే స్పందించి అవసరమైన ఏర్పాట్లు చేస్తామని కేంద్ర జలజీవన్ మిషన్ నిధులు తీసుకొస్తామని హామీ ఇచ్చారు. మల్లవల్లిలో పరిశ్రమలు ఏర్పాటు చేసి ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. 15రోజులు నాయకులు, కార్యకర్తలు కష్టపడి పనిచేస్తే కుటమి అభ్యర్థులు భారీ మెజార్టీతో విజయం సాధించి ప్రభుత్వం ఏర్పాటు చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చలమలశెట్టి రమేష్ బాబు, వద్రాణం హరిబాబు నాయుడు, దయాల రాజేశ్వరరావు, చిరుమామిళ్ళ సూర్యం, వడ్డీ నాగేశ్వరరావు, గుండపనేని ఉమా వరప్రసాద్, మూల్పూరి సాయికళ్యాణి, కోనేరు నాని, వేగిరెడ్డి పాపారావు, వేములపల్లి శ్రీనివాసరావు, మొవ్వ వెంకటేశ్వరరావు, పుట్టా సురేష్, లంకా బాబూ సురేంద్ర బెనర్జీ, యనమదల వెంకయ్యారావు, కలపాల సూర్యనారాయణ, కసుకుర్తి రంగామణి, పుసులూరు లక్ష్మీ నారాయణ, చిన్నాల లక్ష్మీనారాయణ (చిన్నా), మండాది రవీంద్ర, ఆలూరు సురేష్, కఠారి వెంకటకృష్ణ, మొవ్వ వేణుగోపాల్, మద్దా జయరాణి, అక్కినేని కృష్ణ, భార్గవ్, వీర్ల బసవేశ్వరరావు, నక్కా నాగరాజు, కలపాల శ్రీధర్, కొలుసు స్వామి, కాటూరు విజయ్ భాస్కర్, వంపుగాని చిన్ని, కర్రా ప్రసాద్ పాల్, సింగవరపు చంద్రమౌళి, గరికపాటి వెంకటేశ్వరరావు మరియు టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వాసవీ క్లబ్ సేవా కార్యక్రమాలకు అండగా వుంటా

-రాష్ట్ర భవిష్యత్తు మీ చేతుల్లోనే వుంది

-వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ సభ్యులతో ఆత్మీయ సమావేశం

-వందలాదిగా హాజరైన మహిళలు

-ముఖ్యఅతిథిగా పాల్గొన్న కేశినేని శివనాథ్

విజయవాడ, మేజర్ న్యూస్ : దేశ భవిష్యత్తు, రాష్ట్ర భవిష్యత్తు, కుటుంబ భవిష్యత్తు మీ చేతుల్లోనే వుంది. వాసవీ క్లబ్ లోని మహిళలు ఎన్నో సేవ కార్యక్రమాలు చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. సేవ కార్యక్రమాలు



చేస్తున్న మీరు రాజకీయ రంగంలోకి కూడా రావాలి. త్వరలో మహిళా రిజర్వేషన్ రాబోతుంది. ఆర్యవైశ్య సమాజం నుంచి అప్పుడు పోటీ చేయటానికి మీరంతా సిద్ధంగా వుండాలని బిజెపి, జనసేన బలపరిచిన టిడిపి విజయవాడ ఎంపి అభ్యర్థి కేశినేని శివనాథ్ అన్నారు. పశ్చిమనియోజకవర్గం భవానీపురంలోని ఎస్.కన్వెన్షన్ హాల్ లో సోమవారం వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ క్రోధి నామ సంవత్సర ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేశినేని శివనాథ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఈ సమావేశానికి హాజరైన మహిళలు వారి సమస్యలను కేశినేని శివనాథ్ కి విన్నవించుకున్నారు. వాటిని అధికారంలోకి రాగానే పరిష్కరిస్తామని చెప్పారు. ఆర్యవైశ్య పర్మినెంట్ క్యాస్ట్ సర్టిఫికెట్ సమస్యని కూడా నారా లోకేష్ పరిష్కరిస్తానని ఇచ్చిన హామీని గుర్తు చేశారు. ఈ సందర్భంగా కేశినేని శివనాథ్ మాట్లాడుతూ రాజకీయాలకి అతీతంగా వాసవీ క్లబ్ నిర్వహించే సేవకార్యక్రమాలకు తనని ఆహ్వానించాలని తప్పకుండా హాజరవుతానని మాట ఇచ్చారు. ఇంత మంది మహిళ సభ్యులు వాసవీ క్లబ్ లో వుండటం చాలా సంతోషంగా వుందన్నారు. దాదాపు వెయ్యిమంది ఇక్కడ రావటం చూస్తే మీలోని ఐక్యమతం అర్ధమవుతుందన్నారు. గాంధీజీ, పొట్టి శ్రీరాములు వంటి వారు చేసిన సేవలు వెలకట్టలేవని గుర్తు చేశారు. వాణిజ్య కేంద్రంగా ఉన్న విజయవాడలో ఆర్యవైశ్యుల సమస్యలు నేటికీ అపరిష్కృతంగా ఉన్నాయని, పరిష్కారానికి సహకరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలోరాష్ట్ర వాణిజ్య విభాగ అధ్యక్షుడు డూండీ రాకేష్, వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ అధ్యక్షుడు ఆర్.రవిచంద్రన్, మాజీ ఇంటర్ నేషనల్ గవర్నర్ పాలకుర్తి గాయత్రి, వాసవీ క్లబ్ జిల్లా గవర్నర్ కె.ఎల్.వి. సతీష్, మాజీ జిల్లా వాసవీ క్లబ్ గవర్నర్ గద్దం పవన్ కుమార్, నీలిశెట్టి చెన్నకేశవరావు, జిల్లా కోశాధికారి మారం రోజా రాణి, జిల్లా వైస్ గవర్నర్ తూనుగుంట్ల శ్రీధర్ లతో పాటు వాసవీ క్లబ్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రాజధాని అమరావతికి జగన్ వ్యతిరేకి



**-మేనిఫెస్టోలో కూడా మూడు రాజధానిలే అన్నాడు: టిడిపి ఎంపీ అభ్యర్థి శివనాథ్ (చిన్ని)**

**-తూర్పు నియోజకవర్గంలో యాదవ ఆత్మీయ సమావేశం**

**ముఖ్య అతిథులుగా పాల్గొన్న కేశినేని శివనాథ్**

విజయవాడ, మేజర్ న్యూస్: జగన్ ప్రజా పాలనకు వ్యతిరేకి. వైసీపీ మేనిఫెస్టోలో మూడు రాజధానుల అంశం ప్రస్తావించి అమరావతి రాజధానికి వ్యతిరేకంగా ఉన్నాడని స్పష్టం చేశాడు.అమరావతి రాజధానిగా కొనసాగాలంటే చంద్రబాబు అధికారంలోకి రావాలని బిజెపి, జనసేన బలపరిచిన టిడిపి విజయవాడ పార్లమెంట్ అభ్యర్థి కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు.తూర్పు నియోజకవర్గం 10వ డివిజన్ పటమట ఆర్టీసీ కాలనీలో సోమవారం యాదవుల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో 9వ, 10వ 11వ డివిజన్ యాదవ సోదరులందరూ పాల్గొన్నారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన కేశినేని శివనాథ్ మాట్లాడుతూ రాష్ట్ర పరిస్థితితో పాటు, విజయవాడ పరిస్థితి బాగుపడాలంటే ఎన్డీయే కూటమి అధికారంలోకి రావాలన్నారు. మే 13వ తేదీన మీరందరూ తప్పకుండా ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు. ఒక అసోసియేషన్ గా ఏర్పడి ఓటింగ్ పర్సెంట్ పెంచేందుకు కృషి చేయాలని సూచించారు.వైజాగ్ లో వారు కొన్న భూముల ధరలు పెంచడం కోసం మూడు రాజధానులు అని, అంతే కానీ ఏ ప్రాంతాభివృద్ధి కోసం కాదని స్పష్టం చేశారు. రాష్ట్రంలో అన్ని ప్రాంతాలను చంద్రబాబు అభివృద్ధి చేస్తారని, రాష్ట్ర ప్రజలందరూ రాష్ట్రానికి ఏకైక రాజధాని అమరావతి మాత్రమే వుండాలని కోరుకుం టున్నట్లు కేశినేని శివనాథ్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో యాదవ సంఘ నాయకులు చెన్ను సుబ్రహ్మణ్యం, పిన్నబోయిన ప్రకాష్ రావు, పిన్నిబోయిన కుటుంబ రావు, కార్పొరేటర్ దేవినేని అపర్ణ, తెలుగుదేశంపార్టీ సీనియర్ నాయకులు యలమంచిలి కృష్ణమూర్తి, యార్లగడ్డ రంగరావు, రాధరపు ఎల్లబాబు, తులిమిల్లి వీరయ్య, నర్రా జమలయ్య, పెద్ది గోపీచంద్, 11వ డివిజన్ ప్రధాన కార్యదర్శి పామర్తి కిషోర్, జనసేన నాయకులు వీసం సూజాత, దాసరి వెంకటేష్, సూర్యకుమారిలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

